# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

శుక్రవారం 03.04.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...


సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం।। 9618616110


## కేసీఆర్ కుటుంబానికి
# ఏటీఎంలా కాళేశ్వరం



### రాజ్యసభలో బీఆర్ఎస్‌పై కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** రాజ్యసభలో అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందన్నారు. కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్లు కుంగాయన్నారు. కాలేశ్వరం వల్ల ఉగయోగం లేదని నివేదికలు చెప్పాయని తెలిపారు. కాళేశ్వరం ప్రజల డబ్బుతో కట్టారా? లేక కేసీఆర్ సొంత డబ్బుతో కట్టారా అంటూ ప్రశ్నించారు. రూ.లక్ష కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు.వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి నిధులు తీసుకొని కాళేశ్వరం నిర్మించారని కేంద్ర మంత్రి తెలిపారు. భద్రాచలంలో ఉన్న గ్రామాలు ఏపీ పునర్విభజన చట్టంలో చేర్చారని... అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. ఎన్నికల ముందు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మాజీ సీఎంపై ఎందుకు విచారణ జరపలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిలదీశారు.



## కాళేశ్వర జలాలు చూపిస్తం.. వచ్చే దమ్ముందా?

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి హరీశ్‌రావు సవాల్

**హైదరాబాద్, ఏప్రిల్ 2 :** కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్, బీజేపీ మధ్య చీకటి పొత్తుకు సాక్ష్యమని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే కిషన్‌రెడ్డి కొనసాగించారని దుయ్యబట్టారు. 'ప్రపంచంలోనే అతి పెద్ద ఎత్తిపోతల ప్రాజెక్టుగా కాళేశ్వరాన్ని నిర్మించడం అబద్ధమా? 148 మీటర్ల దిగువ ప్రాంతం నుంచి 618 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోయడం అబద్ధమా? ఈ రోజు, ఈ నిమిషానికి మండుటెండల్లో సైతం కాళేశ్వరం ప్రాజెక్ట్ కాలువల ద్వారా జలాలు రైతుల పొలాలకు చేరుతుండటం అబద్ధ మా? ఏది అబద్ధం కిషన్‌రెడ్డీ? పంట పొలాల్లో పారుతున్న కాళేశ్వరం జలాలను చూపించేందుకు నేను సిద్ధం. మరి వచ్చేందుకు మీకు దమ్ముందా?' అని హరీశ్‌రావు సవాల్ విసిరారు.

## ఆమ్ ఆద్మీ పార్టీలో అసమ్మతి

### రాజ్యసభ ఉప నేత పదవి నుంచి రాఘవ్ చద్దా తొలగింపు
### సభలో మైక్ ఇవ్వరాదని కోరుతూ లేఖ



**న్యూఢిల్లీ:** రాజ్యసభ ఉపనేత పదవి నుంచి రాఘవ్ చద్దాను ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తొలగించింది. 2023 నుంచి ఆయన ఆ పదవిలో ఉన్నారు. చద్దా స్థానంలో పంజాబ్ ఎంపీ అశోక్ మిట్టల్‌ను ఆప్ నియమించింది. ఈ మార్పు గురించి రాజ్యసభ సచివాలయానికి సమాచారాన్ని ఆప్ పంపినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్లమెంట్‌లో మాట్లాడేందుకు చద్దాకు మైక్ కేటాయించకూడదని ఓ లేఖలో ఆప్ పేర్కొన్నది.ఆప్ తీసుకున్న ఈ చర్య పార్టీలో అసమ్మతి వదంతులకు దారి తీయగా ఉప నాయకుడిగా ఎంపికైన అశోక్ మిట్టల్ గురువారం మీడియాతో మాట్లాడుతూ అంతా సవ్యంగానే ఉందని, ఈ మార్పు సాధారణమైనదేనని అన్నారు. ఆప్, దాని అగ్రనాయకత్వానికి సంబంధించిన కీలక పరిణామాలపై చద్దా మౌనం కొనసాగిస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.

## రవి వర్మ చిత్రానికి రూ.167 కోట్లు..

### సైరస్ పూనావాలా కొనుగోలు



**న్యూఢిల్లీ:** ప్రఖ్యాత భారత చిత్రకారుడు రాజా రవి వర్మ 1890లో గీసిన 'యశోద అండ్ కృష్ణ' చిత్రం ఈ నెల 1న జరిగిన వేలంలో రూ.167 కోట్ల ధర పలికింది. సీరమ్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇండియా అధినేత సైరస్ పూనావాలా ఈ చిత్రాన్ని కొనుగోలు చేశారు. ఈ చిత్రాన్ని వేలం వేసిన సాఫ్రాన్ ఆర్ట్స్ స్ప్రింగ్ లైవ్ ఆక్షన్ దీనికి రూ.80–120 కోట్లు రావొచ్చని అంచనా వేసింది.అయితే గత రికార్డులను చెరిపేస్తూ అత్యధిక ధరకు అమ్ముడుపోయిన ఒక భారతీయ కళాఖండంగా ఈ చిత్రం నిలిచింది. దీన్ని కొనుగోలు చేసిన పూనావాలా మాట్లాడుతూ.. 'జాతీయ సంపద అయిన రాజా రవి వర్మ చిత్రాన్ని కొను గోలు చేసి భద్రపరిచే అవకాశం నాకు రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ప్రజలు దీన్ని చూసేందుకు అందుబాటులో ఉంచుతాను' అని వ్యాఖ్యానించారు.

## ఫ్యూచర్ సిటీ పనులను పరిశీలించిన సీఎం

### అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశం



**రంగారెడ్డి, ఏప్రిల్ 2 :** రంగారెడ్డి జిల్లా ముచ్చర్ల కేంద్రంగా కొనసాగుతున్న ఫ్యూచర్ సిటీ పనులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం పరిశీలించారు. సాయంత్రం 4 గంటలకు ఫ్యూచర్ సిటీకి చేరుకున్న ఆయన, 5 గంటల వరకు వివిధ పనుల పురోగతిని పరిశీలించారు. ఫ్యూచర్ సిటీలో నిర్మాణం చేపట్టిన పరిపాలనా భవనం, స్కిల్ డెవలప్‌మెంట్, రోడ్ల పనులను అడిగి తెలుసుకున్నారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి చేపట్టబోయే పనులను అధికారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావుకు వివరించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఫ్యూచర్ సిటీ పరిపాలనా భవనాన్ని త్వరగా పూర్తిచేసి ఇక్కడి నుంచే కార్యకలాపాలు నిర్వహించాలని సూచించారు.

## కోల్‌కతాపై హైదరాబాద్ ఘన విజయం

### 'ట్రావిషేక్' మెరుపులు
### రాణించిన క్లాసెన్, నితీశ్



**కోల్‌కతా:** ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఎట్టకేలకు బోణీ కొట్టింది. గురువారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 65 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. సన్‌రైజర్స్ నిర్దేశించిన 227 పరుగుల లక్ష్యఛేదనలో కోల్‌కతా 16 ఓవర్లలో 161 పరుగులకు కుప్పకూలింది. జైదేవ్ ఉనద్కత్ (3/21), ఇషాన్ మలింగ(2/14), నితీశ్‌కుమార్(2/17) ధాటికి నిలదొక్కుకోలేకపోయింది. రఘువంశీ(52) మినహా ఎవరూ ఆకట్టుకోలేకపోయారు. తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్.. హెన్రిచ్ క్లాసెన్ (35 బంతుల్లో 52, 4 ఫోర్లు, 1 సిక్స్), అభిషేక్ శర్మ (21 బంతుల్లో 48, 4 ఫోర్లు, 4 సిక్స్‌లు), ట్రావిస్ హెడ్ (21 బంతుల్లో 46, 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) మెరుపులతో నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 226 రన్స్ చేసింది

## ఏసుక్రీస్తు త్యాగం, ధైర్యం మరువలేనివి

### సీఎం రేవంత్ రెడ్డి..

**హైదరాబాద్:** గుడ్ ఫ్రైడే సందర్భంగా ఏసుక్రీస్తు త్యాగం, ధైర్యాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.ప్రభువు ప్రేమ, కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని అభిలషించారు. శాంతి, కరుణ సందేశాలతోపాటు క్రీస్తు నేర్పిన సేవ, దయ, సోదరభావం ఇప్పటికీ, ఎప్పటికీ మానవాళికి స్ఫూర్తిదాయకమన్నారు. ఏసుక్రీస్తు త్యాగాలకు జ్ఞాపకంగా జరుపుకునే గుడ్ ఫ్రైడేను క్రైస్తవ సోదర సోదరీమణులందరూ భక్తి, శ్రద్ధలతో నిర్వహించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.




# నిరుపేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**వాస్తవం : రామగుండం రూరల్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అంతర్గాం మండలంలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్ ద్వారా సంక్షేమం, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు, మహిళా గ్రూపులకు మహిళ భవనాలు, ఇల్లు లేని వారికి ఇండ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు, మౌలిక వసతులు, ఉపాధి వంటి కీలక రంగాల్లో స్పష్టమైన కార్యాచరణను చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని, రాబోయే కాలంలో అంతర్గాం మండలంలో ఒక ప్రత్యేక ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి కూడా ఉపాధి కల్పిస్తామని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ తెలిపారు. ప్రతి



వారం ఒక ముఖ్య రంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు త్వరితగతిన సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పారదర్శక పాలనతో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని విలేజ్ అంతర్గం హనుమాన్ దేవాలయంకు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ దంపతులు వెళ్లి పూజలు చేసి, పక్కనే ఉన్నటువంటి ప్రైమరీ స్కూల్‌ని సందర్శించి పిల్లల చేత పాటలు చదివించి విద్యార్థులను ఎమ్మెల్యే రాజు ఠాగూర్ దంపతులు అభినందించారు. కార్యక్రమంలో అంతర్గం రాజన్న సేవా సమితి చైర్మన్ మనాలి ఠాగూర్, తహ శీల్దార్ తూము రవీందర్ పటేల్ మండల ప్రజా పరిషత్ అధికారి గాంభీ రావుపేట తిరుపతి, ఎంపీఓ బైరి వేణు మాధవ్ వివిధ గ్రామాల సర్పంచులు గ్రామ సర్పంచ్ ఆంగోతు రవికుమార్ నాయక్, మగ్గిడి స్వరూప– శ్రీనివాస్, దార వేణి జ్యోతి– పరమేష్, దార వేణి సాయికుమార్ ,జాడి లోకేష్, ఆరుముళ్ల మాధవి – మల్లేష్, జూపాక మమత– శ్రీనివాస్, గాదే స్రవంతి –సుధాకర్, వేముల శ్రీనివాస్, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రవీణ్ కుమార్, అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకట స్వామి, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ పాలకవర్గం, సంబంధిత ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది , మండల ప్రజా పరిషత్ సిబ్బంది, పోలీ స్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ,వివిధ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# కూచారంలో ఘనంగా హనుమాన్ జయంతి

**ముఖ్యఅతిథిగా వంటేరు ప్రతాపరెడ్డి**

**వాస్తవం : మనోహరాబాద్:**


మనోహరాబాద్ మండలంలోని కూచరం గ్రామంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి పాల్గొని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ నిర్వహకులు జక్కిడి ఇంద్రసేనారెడ్డి, మాజీ సర్పంచ్ నాయిని లక్ష్మీ నర్సింలు గౌడ్, వేద పండితులు వేణుగోపాల చార్యులు ప్రతాప్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మాజీ



ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,తూప్రాన్ మాజీ ఎంపీపీ గుమ్మడి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రఘుపతి, ప్రభాకర్ రెడ్డి,కృష్ణారెడ్డి,జయరాం, నాయిని ఉదయ్ రంజన్ గౌడ్,వీరేష్ గౌడ్,రమేష్,ప్రశాంత్ గౌడ్,గ్రామస్తులు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.



# మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ ఆత్మహత్య



**వాస్తవం : శేర్లింగంపల్లి**

మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం, బీహార్ రాష్ట్రానికి చెందిన ఇషిక యాదవ్, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నీరజ్ బన్సల్ 2020 సంవత్సరంలో సోషల్ మీడియా ద్వారా పరిచయం ఏర్పరచుకుని పరస్పరం ప్రేమించుకున్నారు. అనంతరం పెద్దల సమక్షంలో 20-02-2026 తేదీన వివాహం చేసుకున్నారు. వివాహానంతరం దంపతులు మియాపూర్‌లోని మక్త మహబూబ్‌పేట్ ప్రాంతంలోని ఒక అపార్ట్మెంట్‌లో నివాసం ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. అయితే, ఇటీవల కాలంలో అదనపు కట్నం తీసుకురావాలని భర్త నీరజ్ బన్సల్ తన భార్య ఇషిక యాదవ్‌ను మానసికంగా వేధిస్తున్నాడని ప్రాథమికంగా తెలిసింది. ఈ వేధింపులను తట్టుకోలేక ఇషిక యాదవ్ తమ నివాసంలోని హాల్‌లో ఫ్యాన్‌కు చున్నీ సహాయంతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. బుధవారం ఉదయం సమయంలో భర్త గమనించి స్థానికుల సహాయంతో ఆమెను కిందికి దించి చూడగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీ నం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు కొనసాగిస్తున్నామని పోలీసులు తెలిపారు.



# ఓసిపి 2 కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు అందజేత

**ఫిట్ సెక్రెటరీ రామిండ్ల మనోహర్**

**వాస్తవం : రామగిరి**

రామగిరి మండలం గురువారం ఓసిపి 2 లో యూనియన్ నాయకుల సమక్షంలో మేనేజర్ సంపత్,ఐఎన్టీయూసి ఫిట్ సెక్రెటరీ రామిండ్ల మనోహర్,ఎఐటియుసి పిట్ సెక్రటరీ మంద సురేష్,బేస్ వర్క్ షాప్ పిట్ సెక్రెటరీలు,కె ఎన్ చారి,పోశం,ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, బండ సమ్మయ్య, సంపత్,వెల్ఫేర్ ఆఫీ సర్, కళ్యాణ్,ప్రీతి,షిఫ్ట్ ఇన్ చార్జ్ లచ్చు,ఇతర ఆపరేటర్లు కార్మిక సోదరులు పాల్గొన్నారు.

# రామ్మోహన్ గౌడ్‌ని సన్మానించిన కిరణ్ కుమార్ యాదవ్



**వాస్తవం:మనోహరాబాద్:**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమితులైన వర్గంటి రామ్మోహన్ గౌడ్‌ని తన నివాసంలో మెదక్ జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ యా దవ్ స్థానిక బిజెపి నాయకులతో వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైనందుకు సం తోషం వ్యక్తం చేస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శ్రీహరి గౌడ్,యాదగిరి,సాయిబాబా గౌడ్, మల్లికార్జున్,డాక్టర్ నరేందర్, కాంత్ యాదవ్,నవీన్, మనోరబాద్ మండల బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహాసభలకు తరలిరండి




**వాస్తవం : హన్మకొండ**

దళిత హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభలు వరంగల్‌లో ఏప్రిల్ 17 ,18 తేదీలలో అబ్నుస్ ఫంక్షన్ హాల్ పోచమ్మ మైదానం వరంగల్‌లో జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన పోస్టర్ను హసన్పర్తి మండలంలో దళిత హక్కుల పోరాట సమితి హసన్పర్తి మండల ఉపాధ్యక్షులు బొడిగె కమలాకర్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా డీహెచ్‌పీఎస్ అధ్యక్షులు రాజారపు రత్నం మాట్లాడుతూ దళితుల అభ్యున్నతకై కృషి చేస్తామన్నారు. దళిత హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర మహాసభలకు హనుమకొండ జిల్లాలోని అన్ని గ్రామాల నుండి దళితులు అధిక సంఖ్యలో హాజరై ఈ యొక్క మహాసభలను విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ నాయకులు రొంటాల దేవా, రాజారపు శ్రీనివాస్, శ్రీనివాస్, మేకల పవన్, అఖిల్, అశోక్, సమ్మయ్య,రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అందరికి అండగా ప్రజా ప్రభుత్వం

**త్వరలో ఇందిరమ్మ బీమా పథకం అమలు చేస్తాం**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**వాస్తవం : వేములవాడ**






ప్రజా ప్రభుత్వం అందరికి ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా గురువారం గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించగా, వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామం గ్రామ సభ, వేములవాడ పట్టణంలోని 25 వార్డులో వార్డు సభ లు నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. వ్యవసాయ యాంత్రీకరణ కింద పలు యంత్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాలకు అండగా ఉన్నారని తెలిపారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ గా నిలిచిందని వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కోటి 15 లక్షల మంది రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు త్వరలో 5 లక్షల జీవిత బీమా కల్పించనున్నామని పేర్కొన్నారు. రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేశామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డు ఇస్తున్నామని వివరించారు. రూ. 14, 600 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో రేషన్ కార్డు దారులకు సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జిల్లాలో 1303 ఇండ్లు పూర్తి చేసి రాష్ట్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రథమ స్థానంలో ఉందని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. రాష్ట్రంలో త్వరలో అల్పాహార పథకం, ఇందిరమ్మ కుటుంబ జీవితం బీమా పథకం, మధ్యాహ్న భోజన పథకం ఇంటర్మీడియట్ వరకు విస్తరణ , ఇంటర్మీడియట్ చదివే దివ్యాంగ విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాలు అందజేయనున్నదని వివరించారు. వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో వంగ హారిక ఇందిరమ్మ ఇల్లు పూర్తి కాగా, గృహ ప్రవేశ వేడుకకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆర్ డి ఒరాధాభాయ్, డీఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, జిల్లా పంచాయతి అధికారి షర్ఫుద్దీన్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీరాజం, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, చెక్కపెల్లి సర్పంచ్ లక్ష్మి పాల్గొన్నారు.

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక పై
# గ్రామ సభ



**వాస్తవం:మనోహరాబాద్:**

మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలో ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. మనోహరాబాద్ తహసిల్దార్ ఆంజనేయులు,సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజు గౌడ్,ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ ల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామంలో నెల కొన్న సమస్యలు,చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చించారు. గ్రామ సభలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యచరణ పై,అలాగే ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అన ంతరం ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తి లను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, పాలకవర్గ సభ్యులు,ఏ రాజ్ కుమార్,రెవెన్యూ, గ్రామపం చాయతీ సిబ్బంది,డ్వాక్రా గ్రూప్ మహిళలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు .

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడమే లక్ష్యం

**ఎల్కలపల్లి సర్పంచ్ ఎరుకల అంజి**

**వాస్తవం : రామగుండం రూరల్**






పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఎల్కలపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమం సర్పంచ్ ఎరుకల అంజి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎరుకల అంజి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్ ద్వారా సంక్షేమం, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు, వితంతులకు, వికలాంగులకు ,వృద్ధులకు పింఛన్లు, గ్రామంలోని ప్రతి వీధులలో ఎవరికి ఎలాంటి సమస్య ఉన్న ,మౌలిక వసతులు, ఉపాధి వంటి కీలక రంగాల్లో స్పష్టమైన కార్యాచరణను చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. ప్రతి వారం ఒక ముఖ్య రంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు త్వరితగతిన సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పారదర్శక పాలనతో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని గ్రామ సర్పంచ్ ఎరుకల అంజి స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమ –శ్యామ్, పంచాయతీ కార్యదర్శి రమ్య, గ్రామ పాలకవర్గం, సంబంధిత ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది ,మండల ప్రజా పరిషత్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ,వివిధ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శివ్వారం గ్రామపంచాయతీలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక



**వాస్తవం : జైపూర్**

జైపూర్ మండలం శివ్వరం గ్రామంలో గ్రామ సభలను పురస్కరించుకొని ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలో రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు మహాలక్ష్మి , మహిళలకు ఉచిత బస్సు, 500/- కి గ్యాస్ సిలెండర్, సన్నరకంవడ్ల కొనుగోలుకు బోనస్, చేయూత, గృహజ్యోతి, కళ్యాణ లక్ష్మీ, శాదిముబారక్, కొత్త రేషన్ కార్డులు మొదలగు పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి అంజన్ గౌడ్ అధ్యక్షత వహించగా, ప్రత్యేక అధికారిగా డి. ప్రణీత , పంచాయతీ కార్యదర్శి శ్రీ జి. ప్రవీణ్ , ఉపసర్పంచ్ , వార్డు సభ్యులు , వివిధ డిపార్ట్మెంట్ల యొక్క అధికారులు గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.






# జోగిపేట జాతరలో నేత్రపర్వంగా లంక దహనం

**వాస్తవం: అందోల్**

తారాజువ్వల వెలుగులు మీరమిట్లు కొలిపే కాంతులు రంగురంగుల విద్యుత్ దీపాలు దేదీప్యమానమైన వెలుగులతో జోగిపేట హై స్కూల్ గ్రౌండ్ దద్దరిల్లిపోయింది. గత వారం రోజులుగా జరుగుతున్న జోగిపేట జోగినాధునిజాతర ఆఖరి ఘట్టం లంక దహనంతో ముగిసింది. బుధవారం అర్ధరాత్రి లంక దహనాన్ని కనుల పండగ గాసాగించారు ఎటు చూసినా జనాలు ఇసుకేస్తే రాళ్ళని ప్రజలు. చిన్నారుల నాట్య ప్రదర్శన మధ్య లంక దహనం చేశారు. ముందుగా రావణాసురుని ప్రతిమ వద్ద పూజారి భద్రప్ప ప్రత్యేక పూజలు చేసి లంక దహనం ప్రారంభించారు. ముఖ్యంగా కురుమ వాడకు చెందిన కురుమ యువకులచే రామ లక్ష్మణ వేషధారణ ప్రజలను ఆకట్టుకుంది. మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# త్వరలోనే ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు

### ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యం అవసరం
### అధికారులు ఆ దిశగా దృష్టిపెట్టాలి
### పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
### వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు ఆ దిశగా కృషి చేయాలని వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్ స్పష్టం చేశారు. వర్గల్ మండల కేంద్రంలో సర్పంచ్ జయ భారతి అధ్యక్షతన జరిగిన గ్రామ సభకు ఆమె హాజరై మాట్లాడారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ భీమా పథకాన్ని అమలు చేయనుండగా, ఆ కుటుంబ సభ్యులకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా, పార్టీలకు అతీతంగా వర్తింపజేస్తుండగా, పేదలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం పొందాలని సూచించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ 500కే వంట గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి, తెల్ల రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, సన్నదాన్యానికి రూ 500 బోనస్ తదితర వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. అయితే గ్రామ సభల్లో అర్హులైన పేదలను గుర్తించాలని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తేవాలని తద్వారా ప్రాధాన్యత క్రమంలో వాటిని పరిష్కరించనున్నట్లు చెప్పారు. కాగా మొదటగా వివిధ అంశాలపై అధికారులు తమ నివేదికలను సభకు సమర్పించగా, నెలకొన్న సమస్యలను ప్రజలు సభ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, ప్రత్యేక అధికారి పవన్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సందీప్ కుమార్, మాజీ ఎంపీపీ మోహన్, మాజీ జెడ్పిటిసి ప్రభుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపిన అట్టేపల్లి రామ ప్రభు



వాస్తవం : శేరిలింగంపల్లి

హనుమాన్ అట్టేపల్లి రామప్రభు ఈరోజు మియాపూర్ లోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల శ్రేయస్సు, ప్రాంత అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. అలాగే అక్కడి భక్తులతో కలిసి స్వామివారి ఆశీర్వాదాలు స్వీకరించారు. అనంతరం హనుమాన్ జయంతి సందర్భంగా విట్టల్ , శ్రీకాంత్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన “అన్నసమారాధన”కార్యక్రమంలో పాల్గొన్నారు. వారికి వారి కుటుంబానికి హనుమంతుని దీవెనలు ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా పాలన

### మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టిబాబు

వాస్తవం : అందోల్

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజ పాలనకార్యక్రమం చేపట్టామని అందోల్ జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టి బాబు అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం చిట్టిబాబు ఆధ్వర్యంలో పట్టణంలోని ముదిరాజ్ సంఘం ఆవరణలో జరిగింది, ఇందులో15,17,19 వార్డులకు సంబంధించిన ఇండ్ల స్థలాలు (ఖాళీ స్థలాలు) , నూతన పెన్షన్స్ అప్లికేషన్స్ గురించి ఇందిరమ్మ ఇండ్లు ఉచిత కరెంటు వడ్డీ లేని రుణాలు కొత్త రేషన్ కార్డులు తదితర అంశాలపైన చర్చించారు. ఈ కార్యక్రమంలో అందోల్ జోగిపేట 15వ వార్డ్ కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు 19 వ వార్డు కౌన్సిలర్ అల్లే మంజుల శ్రీకాంత్ , 17వ వార్డునేనావత్ మేఘరాణి సైలన్ , ఇంచార్జ్ లు తుపాకుల శివ కుమార్,



సాయికుమార్ , ఆర్పీ లు అనిత, గంగని అనిత వైద్య సిబ్బంది విద్యుత్ సిబ్బంది మల్లికార్జున్ గోపాల్ లు ఇతర వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# రత్నాపూర్‌లో అంగరంగవైభంగా హనుమాన్ జయంతి వేడుకలు



### ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ
### అధికారులకు ఘన సన్మానం

వాస్తవం : రామగిరి

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ పల్లె ప్రతిమ పీరావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.అద్రియాల గని జమ్ కో కంపెనీ జనరల్ మేనేజర్ వల్లేటి నరసింహారావు ఆధ్వర్యంలో సుమారు 800 మందికి అన్నదానం ఏర్పాట్లు చేశారు.అద్రియాల గని ఎస్ ఓ టు జిఎం బండి సత్యనారాయణ,జెమ్ కో కంపెనీ మేనేజర్ వల్లేటి నరసింహారావు, ప్రాజెక్టు మేనేజర్ బల్ల శ్రీధర్,మేనేజర్ ఎస్పీ సింగ్, ఇంజనీర్ చైతన్య,విఠల్ కంపెనీ ప్రతినిధి బండారి శ్రీకాంత్ ను సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానించారు.వీరితోపాటు కల్వచెర్ల సర్పంచ్ రేండ్ల.శారద కుమారస్వామి,మాజీ ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి,బూరుగు రాజు గౌడ్ పూజలో పాల్గొన్నారు.రత్నాపూర్ నుండి సెంటినరీ కాలనీ,రాంనగర్ మీదుగా రత్నాపూర్ వరకు ద్విచక్ర వాహనాలతో శోభా యాత్ర భారీ ర్యాలీ నిర్వహించారు.స్థానిక పూజారి సౌమిత్రి కృష్ణమాచార్యులు హనుమాన్ దేవాలయంలో హోమం తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ సభ్యులు అబ్బా ప్రవంతి వెంకటేష్,జక్కుల పద్మ చందన్,కేక్కర్ల ఉషా అశోక్,బత్తిని ప్రశాంత్,అల్లి రమేష్, పున్నం మనితేజ,బత్తుల రాజమణి రమేష్, స్థానిక నాయకులు సందెవేన.కుమార్,కొండు అంజన్న,కొండు లక్ష్మణ్,పబ్బా మొగిలిలతో పాటు బొంగురాల రవి,కెక్కర్ల. మోహన్,కేశవన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేదల నివాస స్థలాలను పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నాన్ని మానుకోవాలి

### నడిగడ్డ తాండ గిరిజన సంక్షేమ సంఘం నాయకుల డిమాండ్

వాస్తవం : శేరిలింగంపల్లి

గురువారం నడిగడ్డ తండావాసులు శేరిలింగంపల్లి మండల రెవెన్యూ కార్యాలయ ఆఫీసర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. తదంతరం మేము గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతం లోనే జీవించుచున్నాము. మేమంతా ఎస్సీ ఎస్టీ బీసీ ఇతర మైనార్టీ వర్గాల చెందిన, వెనుకబడిన, పేదవాళ్ళము. ఈ ప్రా ంతం చుట్టుపక్కల కూలి పనులు చేస్తూ మరియు ఇతర చిన్న చిన్న పనులు చేస్తూ జీవిస్తున్నాము, మరో ప్రాంతానికి మమ్ము లను వేరే ప్రాంతానికి తరలించిన మా జీవనోపాధికి తీవ్ర వి ఘాతం కలుగుతుంది. ప్రభుత్వం నుండి మాకు ఎలాంటి లబ్ది కలగా పోయిన మాకు మేమే జీవనోపాధి కల్పించుకుని బతు కుతున్నాం.ఈ పరిస్థితుల్లో మరో ప్రాంతానికి తరలించి గృహ నిర్మాణం జరిపి మా జీవనోపాధికి ముప్పు చేయకండి, ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన చేసిన వాగ్దానాలలో భా గంగా ఇందిరమ్మ ఇండ్లు




అనే పథకం కింద పేదలు నివసి స్తున్న స్థలాలలో ఇండ్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇచ్చి ఇల్లు కట్టిస్తామని హామీ ని అమలు చేయాలని అందు లో భాగంగామా తండా లో ఉన్న పేద ప్రజల ఇండ్లకు ప్రతి ఒక్కరికి 5 లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇప్పు డు మేమున్న స్థలాల లో యధాతథంగా మా ఇండ్లు మేము నిర్మించుకొనుటకు ప్రభుత్వం అనుమతించాలని తండా గిరిజన సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

# పౌనూర్‌లో ఘనంగా ప్రజా పాలన కార్యక్రమం

## సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ప్రజలు

వాస్తవం : జైపూర్

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలను పురస్కరించు కొని ప్రత్యేక గ్రామ సభ నిర్వహించడం జరిగింది. మొదటగా తెలంగాణా రాష్ట్ర గీతాన్ని ఆలపించడం జరిగింది. తదుపరి ముఖ్యమంత్రి యొక్క సందేశాన్ని గ్రామ సభలో ప్రజలకు వివరించారు . అలాగే వివిధ శాఖల వారీగా లాబోక్తుల జాబితాను శాఖలవారీగా విజయాలను గురించి వివరించడం జరిగింది. వివిధ ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్ధిదారుల పేర్లను బహిరంగంగా గ్రామసభ లో చదివి వినిపించడమయినది. అలాగే పథకాల ద్వారా ప్రయోజనం పొందిన లబ్ధిదారుల ద్వారా అభిప్రాయాలను సభలో పంచుకోవడం జరిగింది. స్థానిక ప్రజాప్రతినిధులు ప్రసంగించి వారి యొక్క అభిప్రాయాలను ప్రభుత్వ పథకాలను గురించి మాట్లాడడం జరిగింది.ఇట్టి గ్రామ సభలో రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు మహాలక్ష్మి , మహిళలకు ఉచిత బస్సు, 500/- కి గ్యాస్ సిలెండర్, సన్నరకంవడ్ల కొనుగోలు కు బోనస్, చేయూత, గృహజ్యోతి, కళ్యాణ లక్ష్మీ, శాదిముబారక్, కొత్త రేషన్ కార్డులు మొదలగు పథకాలు గురించి వివరించనైనది. అలాగే వ్యవసాయం, ఆరోగ్యం, సంక్షేమం, విద్య, మౌలిక సదుపాయాలు ,రోడ్డు భద్రత, మహిళా అండ్ శిశు సంరక్షణ, యువత, క్రీడలు, మహిళలు పర్యావరణము లాంటి 9 అంశాలపై చర్చించడం జరిగింది. లబ్ధిదారుల జాబితాలు చదివి వినిపించనైనది. ఇంకా ఎవరికైతే అర్హత ఉండి మంజూరి కాలేదో వారు కూడా దరఖాస్తులు చేసుకోవాలని చెప్పడం జరిగింది. అలాగే గ్రామాభివృద్ధి అంశాలు చర్చించడం జరిగింది. ప్రభుత్వ పథకాలపై లబ్ధిదారుల అభిప్రాయాలు సేకరించడం జరిగింది. 1.ఇట్టి కార్యక్రమంలో మహిళా భవనం నిర్మించడానికి స్థలం కేటాయించాలని కోరడం జరిగింది. 2.యువతకు ఓపన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. 3.గ్రామంలోని ప్రజలను





గాయపరుస్తున్న, వివిధ రకాల పంటలు నాశనం చేస్తున్న కోతుల నుండి రక్షించాలని కోరడం జరిగింది. అలాగే పౌనూర్ గ్రామపంచాయతీలోని ప్రభుత్వ పాఠశాలలో 4వ తరగతి వరకు చదువుకొని ఇటీవల వెలువడిన ఐదవ తరగతి గురుకుల పాఠశాల ప్రవేశాల్లో ఉత్తీనులైన విద్యార్థి గజేల హిమాన్న గౌడును సన్మానించిన ఉపాధ్యాయుడు దిలీప్. పౌనూర్ గ్రామసభ సమావేశ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వేముల సుధా తిరుపతి గౌడ్ అధ్యక్షత వహించగా, ప్రత్యేక అధికారిగా ఇందరపు శివలీల , పంచాయతీ కార్యదర్శి మారేపెల్లి భాస్కర్, జిపిఓ భారతి, సీసీ సరిత,ఉపసర్పంచ్, వార్డు సభ్యులు వివిధ డిపార్టెంట్ల యొక్క అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గంద్రవాణిగూడెం గ్రామంలో గ్రామసభ



వాస్తవం : మాడుగులపల్లి

మండల పరిధిలోని గంద్రవాణి గూడెం గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా స్థానిక సర్పంచ్ బొబ్బిలి కావ్య శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించడం జరిగింది ముందుగాతెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు తదుపరి ముఖ్యమంత్రి యొక్క సందేశాన్ని గ్రామసభలో ప్రజలకు వినిపించడం జరిగింది ఈ యొక్క గ్రామ సభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి ఆరు సంక్షేమ పథకాల గురించి లబ్ధి పొందిన ప్రతి వారి నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఏఈఓ సరిత, స్థానిక సర్పంచ్ బొబ్బిలి కావ్య శ్రీనివాస్ యాదవ్, ఉప సర్పంచ్ కళావతి సత్యనారాయణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్, మాజీ సర్పంచ్ చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, కర్ర శ్రీనివాస్ రెడ్డి గాదె వెంకటరెడ్డి వార్డ్ మెంబర్స్ గుండెబోయిన నాగరాజు,సుధాకర్ రెడ్డి, నాగమ్మ, వంశీ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజల చేరువకే ప్రభుత్వ పథకాలు

## చేసిందే చెప్పడం కాంగ్రెస్ సర్కార్ నైజం

## నల్లగొండ సభలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి

వాస్తవం : శంకరపట్నం

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకే ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక గ్రామసభలు నిర్వహిస్తున్నామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. గురువారం తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో ప్రజాపాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన గ్రామ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు పరిపూర్ణ అవగాహన కల్పించాలన్నదే గ్రామసభల ప్రధానోద్దేశమని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో చేపట్టని అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పాలనలో అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, సన్నరకం వడ్లకు బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు జారీ, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు, వాటి ద్వారా చేకూరుతున్న లబ్ధి గురించి ఆయన ప్రజలకు వివరించారు. అలాగే త్వరలో కొత్తగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్మీడియెట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, అల్పాహారం వంటి తదితర పథకాల ద్వారా మరింత మేలు చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధిని కాంక్షిస్తూ





పథకాలను అమలు చేస్తున్నదని, ఆయా పథకాల్లో మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. అంతే కాకుండా ఇప్పటి వరకు మూడు పర్యాయాలు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలిచ్చిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కిందన్నారు. మహిళల పేరిట ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ వారి సొంతింటి కలలను సాకారం చేస్తున్నామన్నారు. నివేశన స్థలాలు లేని వారికి ప్రభుత్వపరంగా స్థలాలు ఇస్తూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులును చేయాలన్న రేవంత్ రెడ్డి లక్ష్యానికి అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని ఆయన గుర్తు చేశారు. రైతుల కన్నీళ్లు తుడవడం, వారి కళ్లల్లో ఆనందాన్ని చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం,విద్య,వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. ప్రజలకు ఎన్నో విధాలుగా మేలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు.జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు తోడ్పడతాయన్నారు. సమస్యల పరిష్కారానికి ఇవి వేదికవుతాయన్నారు. గ్రామసభల్లో అన్ని ప్రభుత్వశాఖలు ప్రగతి వివరాలు వెల్లడించడం ద్వారా ప్రజలకు పథకాలపై అవగాహన పెరుగుతుందన్నారు. ఫలితంగా ప్రభుత్వ పథకాల ద్వారా మరింత లబ్ధిపొందేందుకు వీలు కలుగుతుందన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని, అభివృద్ధికి అందరూ పాటుపడాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, నల్లగొండ గ్రామ సర్పంచ్ జింక మారుతి, మండల తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఉప అధికారి డాక్టర్ రాజగోపాల్,ట్రాన్స్ కో కార్యనిర్వాహక ఇంజినీర్ ఎండీ ఖాసిం, ఐకేపీ ఏపీఎం వాణిశ్రీ, ఐసీడీఎస్ అధికారులు శ్రీలత, ఫర్వీన్, ఎంపీవో శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, గృహ నిర్మాణ సంస్థ ఏఈ సాయిశ్రీజ, ఉప సర్పంచ్ రేణుక, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, శ్రీగిరి రంగారావు ,బుధారపు శ్రీనివాస్,గోగూరి నర్సింహారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి,రాము,రమేశ్, మార్క నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అసత్య ప్రచారం

బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్
వంటేరు ప్రతాప్ రెడ్డి
తెలంగాణ సస్యశ్యామలానికి కాళేశ్వరమే కారణం
కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడు
మట్టి కూడా తీయలేదు
కులమత రాజకీయాలతో బీజేపీ లబ్ది
కేంద్ర రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు దివాలా అంచుల్లో



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి
కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయ లాంటిది.. దాన్ని అవమానపరచడం తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడమే అని గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్ కాళేశ్వరంపై లక్ష కోట్లు వృధా అయినాయని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కేసీఆర్ నేతృత్వంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే ఎడారిగా ఉన్న తెలంగాణ సస్యశ్యామలమైందని, మూడు లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండిందని గుర్తు చేశారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కేంద్రానికి కనిపించడం లేదా అని నిలదీశారు. కాళేశ్వరం ఇంకా పూర్తి కాలేదని కెనాల్స్ నిర్మాణం మిగిలి ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తట్టెడు మట్టి కూడా తీయలేదని మండిపడ్డారు.గత 70 సంవత్సరాల కాంగ్రెస్ బీజేపీ హయాంలో రైతులు కరెంటు లేక, విత్తనాలు దొరకక, గిట్టుబాటు ధరలు లేక ఆత్మహత్యలు చేసుకునేవారని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితుల్లో కేసీఆర్ కాళేశ్వరం వంటి గొప్ప ప్రాజెక్టు నిర్మించారని అభినందించాల్సింది పోయి తమ వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన 10 సంవత్సరాలలో మోడీ ప్రభుత్వం 150 లక్షల కోట్లు అప్పు చేసి ఒక్క కొత్త నీటిపారుదల ప్రాజెక్టు కట్టలేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం 27 నెలల్లో మూడు లక్షల కోట్లు అప్పు చేసి తట్టెడు మట్టి కూడా తీయలేదని ఆరోపించారు. 15 లక్షలు, రెండు కోట్ల ఉద్యోగాలు, నల్లధనం వాపసు అన్నీ మోసమేనని తెలిపారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, దిగుమతులు పెరిగి ఎగుమతులు తగ్గి రూపాయి పతనమైందని మండిపడ్డారు. కేవలం కులమత రాజకీయాలతో బీజేపీ లబ్ది పొందుతుందని మోడీ మార్క్ డెవలప్మెంట్ దేశంలో ఎక్కడా కనిపించడం లేదని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు దివాలా అంచుల్లో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో హైడ్రా, మూసీ పేరిట ప్రజల సొమ్ము దోచుకుంటున్నారని, రాఘవ కన్స్ట్రక్షన్ పేరిట భూకబ్జాలు, స్కాములు జరుగుతున్నాయని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేసీఆర్ పై నిందలు వేయడం ఆపి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్ పర్సన్ కళ్యాణ్‌కర్ పద్మాబాయి నర్సింగరావు, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, కౌన్సిలర్లు అత్తిలి శ్రీనివాస్, మామిడి శ్రీధర్, కోట బాబు, కాముని మురళి, గోలి మమతా సంతోష్, భాగ్యలక్ష్మి కనకసేన, మన్నేరూప వెంకటేష్, కప్ప మమతా పోచయ్య, మాజీ కౌన్సిలర్ గుంటుకు రాజు, నాయకులు అహ్మద్, స్వామిచారి, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మందుల సామేలుకి వినతిపత్రం అందజేత



వాస్తవం : మోత్కూర్
స్థానిక మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో మోత్కూర్, అడ్డగూడూరు మండలాల లబ్దిదారులు అందరూ కలిసి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుని కలిసి దళిత బంధు నిధులను విడుదల చేయాలని మరి యు మాకు గత ప్రభుత్వం ఏదైతే దళిత బందు పథకం కిం ద 2023 లో 3 లక్షల రూపాయలను జమ చేసింది. మిగి లిన 7 లక్షల రూపాయల ను జమ చేసే నిధులు విడుదల చేసే సమయానికి ఎన్నికల కోడ్ దృష్ట్యా ఆగిపోయింది. వెంటనే ప్రభుత్వాలు మారడం దళిత బందు పథకం అకౌంట్ ఫ్రిజ్ లో ఉంది. దీనికి సంబంధించిన అధికారులను కలవడం జరిగింది. మీరు స్పందించి మమ్మల్ని ఆదుకోవాలని మనసారా కోరుకుంటున్నాం.వినతిపత్రం అందజేయడం జరిగింది. మీా సామేలు గారు సానుకూలంగా స్పందించి మిమ్మల్ని అదుకుంటా వెంటనే మీ నిదులను విడుదల చేపించే బాధ్యత నాది...సంబంధించిన అధికారులతో మాట్లాడుతా అని హామీ ఇవ్వడం జరిగింది..దళిత బందు లబ్దిదారులు అందరూ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో దళిత బంధు లబ్దిదారులు ప్రతి ఒక్కరు అందరూ పాల్గొన్నారు.... కార్యక్రమంలో కూరెళ్ళ రమేష్, దాసరి నరేష్,ఎ రమేష్, బి, బిక్షం, ఎ, బాషా,పరశరాములు,ఆనంద్, యాదగిరి, రమేష్, ప్రవీణ్,నాగరాజు, వెంకన్న, పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అఖండ జ్యోతికి ప్రత్యేక గుర్తింపు



వాస్తవం : గంభీరావుపేట
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రాచీన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో చాళుక్యుల కాలం నుండి సుమారు 700--సంవత్సరాలుగా నిరంతరాయంగా వెలుగుతున్న అఖండ జ్యోతి (నందా దీపం) కు విశిష్ట గుర్తింపు లభించింది.భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో అరుదైన విశేషంగా నిలిచిన ఈ పవిత్ర జ్యోతి, నిజాం కాలం నుండి నేటి వరకు ఎప్పుడూ ఆరిపోకుండా వెలుగుతుండటం గ్రామ ప్రజల అచంచల భక్తి, సంప్రదాయ పరిరక్షణ, ఆధ్యాత్మిక నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ జ్యోతి గ్రామానికి ఐశ్వర్యం, సుభిక్షం, ధాన్యసమృద్ధి ప్రసాదిస్తుందని స్థానిక భక్తులు గాఢ విశ్వాసంతో భావిస్తున్నారు.గ్రామస్తులు నిత్యం ఇంధనం సమకూర్చి ఈ పవిత్ర జ్యోతిని కొనసాగిస్తూ రావడం ఒక అరుదైన సామూహిక ఆధ్యాత్మిక సేవగా గుర్తించబడింది. శతాబ్దాలుగా కొనసాగుతున్న ఈ విశిష్ట అఖండ జ్యోతి పరంపరను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రత్యేక రికార్డుగా గుర్తించింది.ఈ సందర్భంగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఫౌండర్ చైర్మన్ డా. చింతపట్ల వేంకటా చారి, డా. టి.వి. అశోక్ కుమార్ తిరునగరి చేతుల మీదుగా ఆలయ ప్రతినిధులకు ప్రత్యేక గుర్తింపు సర్టిఫికేట్ సగర్వంగా ప్రదానం చేయబడింది.ఈ గుర్తింపు గంభీరావుపేట గ్రామ ఆధ్యాత్మిక వైభవాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత వెలుగులోకి తీసుకురానుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు రహ్ వీర్ పథకంతో రూ.25 వేల పారితోషికం

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే




వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)
రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ సహాయం అందించి వారి ప్రాణాలను కాపాడే బాధ్యతగల పౌరులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "రహ్ వీర్ పథకం" ద్వారా రూ.25 వేలు నగదు పారితోషికం, ప్రశంసా పత్రంఅందజేయబడుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే తెలిపారు.దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ప్రమాదం జరిగిన తొలి గంటను "గోల్డెన్ అవర్" గా పరిగణిస్తారని, ఈ సమయంలో బాధితులకు సమయానికి వైద్య సహాయం అందితే అనేక ప్రాణాలు రక్షించవచ్చని పేర్కొన్నారు. కానీ కొంతమంది పోలీస్ కేసులు ఉంటాయోచ్చనే భయంతో గాయపడిన వారికి సహాయం చేయడానికి వెనుకంజ వేస్తున్నారని, ఈ భయాలను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం "రహ్ వీర్ పథకం"ను అమలు చేస్తోందని తెలిపారు.ఈపథకం ప్రకారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడిన వారికి ప్రభుత్వం రూ.25 వేలు నగదు ప్రోత్సాహంతో పాటు ప్రశంసా పత్రం అందజేస్తుందని, సహాయం చేసిన వ్యక్తిపై ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే 108 అంబులెన్స్ సేవలకు సమాచారం ఇవ్వాలని, సమీపంలోని ప్రభుత్వ, లేదా ప్రైవేట్ ఆసుపత్రికి గాయపడిన వారిని తరలించాలని సూచించారు. ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించి ప్రాణాలను కాపాడే కార్యంలో భాగస్వామి కావాలని కోరారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# హార్టికల్చర్ యూనివర్సిటీలో మహిళా కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

లైబ్రరీ డిజిటలైజేషన్ ఆర్ఎఫ్ఐడి సేవలు తెలుసుకున్న విద్యార్థులు
మొక్కల పెంపకంలో నూతన ఆవిష్కరణలు అధ్యనం
40 మంది విద్యార్థులకు విజ్ఞానదాయక అనుభవం
ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

క్షేత్ర పర్యటనలు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలకు మించిన అనుభవాన్ని అందిస్తాయి అని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం అభిప్రాయపడ్డారు. విద్యార్థుల పాఠ్య ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గజ్వేల్ విద్యార్థులు డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ సైన్స్, డిపార్ట్మెంట్ ఆఫ్ బోటనీ ఆధ్వర్యంలో ములుగులోని శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీని సందర్శించారు. యూనివర్సిటీ లైబ్రరీలో డిజిటలైజేషన్, ఆన్లైన్ ఆఫ్లైన్ రిసోర్సెస్ వినియోగం, ఆర్ఎఫ్ఐడి సాంకేతికత ద్వారా విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్, అధ్యాపకులు లైబ్రరీ సేవలు ఎలా పొందుతున్నారో ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో




విద్యార్థులు సెరికల్చర్, హార్టికల్చర్ ఎక్సలెన్స్ సెంటర్, హైడ్రోఫోనిక్ సెంటర్లను సందర్శించారు. మొక్కల పెంపకంలో వచ్చిన నూతన ఆవిష్కరణలు, ఆధునిక పద్ధతులను విద్యార్థులు అధ్యయనం చేశారు. సుమారు 40 మంది విద్యార్థులు ఈ విజ్ఞానదాయక పర్యటనలో పాల్గొన్నారు. పర్యటనలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ ఏ. వేణు, వృక్షశాస్త్ర విభాగం ఇంచార్జ్ డాక్టర్ ఆర్. సునీత, అధ్యాపకులు శ్రీ ఎస్. వీరయ్య, శ్రీ రమణారెడ్డి, శ్రీమతి శృతి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




పెద్దపల్లి పార్లమెంట్ కోఆర్డినేటర్ పల్లె శాంతిరాజ్

వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి

ఏసుక్రీస్తు శిలువలో మృతి చెందిన సంఘటనను జ్ఞాపకం చేసుకుంటూ..గోదావరిఖని,మార్కండేయ కాలనీలోని మంద సరోజ ఇంటి ప్రాంగణంలో ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ పెద్దపల్లి పార్లమెంట్ కోఆర్డినేటర్ పల్లె శాంతిరాజ్ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.పల్లె శాంతిరాజు దీంతో 25వ సారి రక్త దానం చేశారు.పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన బ్లడ్ డొనేషన్ వాళ్ళు పాల్గొని,బ్లడ్ ని కలెక్షన్ చేశారు.వ్యక్తుల నుండి తీసిన రక్తము ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఉచితంగా అందజేయబడుతుందని ప్రభుత్వ బ్లడ్ డిపార్ట్మెంట్ వారు పేర్కొన్నారు.నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు మని చెప్పిన క్రీస్తు మాటలను జ్ఞాపకం చేసుకుంటూ గోదావరిఖని క్రైస్తవ యువత రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రశాంత్,గౌతమ్, వినోద్,కిరీట్,ప్రభాకర్,సందీప్,ఫణి, ఆహారోన్,ప్రవేష్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలు ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్ట్

రూ. 95 వేల విలువైన సొత్తు స్వాధీనం
ఎల్కతుర్తి ఎస్సై ఎ. ప్రవీణ్ కుమార్

వాస్తవం : ఎల్కతుర్తి

మండల కేంద్రంలో పట్టపగలు తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగతనానికి పాల్పడిన నిందితుడిని ఎల్కతుర్తి పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఎస్సై ఎ. ప్రవీణ్ కుమార్ కేసు వివరాలను వెల్లడించారు.ఘటన వివరాలు.గత నెల మార్చి 31వ తేదీన ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన నరిగే సంధ్య అనే మహిళ తన ఇంటికి తాళం వేసి వెళ్లగా, గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి లోపలికి చొరబడ్డారు. బీరువాలో ఉన్న నగదు, వెండి, బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, ఉన్నతాధికారుల ఆదేశాలతో దర్యాప్తు వేగవంతం చేశారు.నిందితుడి పట్టివేత:గురువారం మధ్యాహ్నం గ్రామ శివారులో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, ఒక వ్యక్తి పోలీసులను చూసి అనుమానాస్పదంగా పారిపోవడానికి ప్రయత్నించాడు. పోలీసులు అతడిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు వలపదాసు ప్రవీణ్ (తండ్రి: చంద్రమౌళి), గ్రామం: పత్తిపాక, మండలం: శాయంపేట అని తేలింది. సంధ్య ఇంట్లో దొంగతనం చేసింది తానేనని నిందితుడు అంగీకరించాడు.రికవరీ చేసిన సొత్తు:నిందితుడి వద్ద నుండి సుమారు 95 వేల రూపాయల



విలువైన కింది సొత్తును స్వాధీనం చేసుకున్నారు:9 గ్రాముల బంగారు ఆభరణాలు210 గ్రాముల వెండి వస్తువులు 20,000 రూపాయల నగదు సిబ్బందికి అభినందనలు:అత్యంత వేగంగా కేసును ఛేదించి దొంగను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై ఎ. ప్రవీణ్ కుమార్, కానిస్టేబుళ్లు భాస్కర్, బక్కయ్య, రంజిత్, సుమన్, హోంగార్డులు భాస్కర్, శ్రీనివాస్ లను సి.ఐ. పులి రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.పోలీసుల సూచనలు:ప్రజలు ఇళ్లకు తాళం వేసి వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి, వీలైతే పొరుగువారికి సమాచారం అందించాలి.గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు, అనుమానాస్పదంగా తిరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.నేర నియంత్రణలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

## అగ్రహారం జోడాంజనేయ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్



వాస్తవం : వేములవాడ రూరల్

వేములవాడ మండలం అగ్రహారంలోని శ్రీ జోడాంజనేయ స్వామిని రాజన్న సిరిసిల్లజిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం దర్శించుకున్నారు.హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా స్వామిని దర్శించుకునేందుకు జిల్లా కలెక్టర్ విచ్చేయగా ఆలయ ఇంచార్జి కార్యనిర్వహణాధికారి వెంకన్న, అర్చకులు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అగ్రహారం జోడాంజనేయ స్వామిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ



వాస్తవం : వేములవాడ రూరల్

చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా వేములవాడ మండలంలోని అగ్రహారంలోని జోడాంజనేయ స్వామిని గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే దర్శించుకున్నారు.ఈసందర్భంగా ఆలయ పూజారులు జిల్లా ఎస్పీ కి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం జిల్లా ఎస్పీకి తీర్థ ప్రసాదాలు అందజేశారు.జిల్లా ఎస్పీ వెంట వేములవాడ డిఎస్పీ శ్రీనివాసులు,పట్టణ సిఐ వీరప్రసాద్,ఆర్ఐ సురేష్,ఎస్ఐ రాజు,ఆలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

వాస్తవం : వేములవాడ

తెలంగాణ పౌరుషానికి ప్రతీక, తెలంగాణ రాబిన్ హుడ్, బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 317 వ వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ..... 14వ శతాబ్దం కాలంలో ఐరోపా చరిత్ర లో పాలకులు, పీడకలను ఎదిరించి పీడుతులను కాపాడడానికి కారణజన్ముడుగా వ్యవహరించిన రాబిన్ హుడ్ పోరాట వీరత్వానికి ఒక నమూనా, తెలంగాణ రాబిన్ హుడ్, తెలంగాణ పౌరుషానికి ప్రతీక, బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, పీడిత ప్రజలకు రక్షకుడిగా నిలిచి దళిత, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని



మొదటి సారిగా నిరూపించిన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ పోరాట యోధుడు, పాలకుడని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానికులు సయ్యద్ షబీర్, పబ్బ కిరణ్, అక్కెనపల్లి పరశురాం, పాఠశాల ఉపాధ్యాయులు దుర్శెట్టి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయం

## ఇల్లందలో ఘనంగా పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

వాస్తవం : వర్ధన్నపేట

రాచరికపు వ్యవస్థ నీడలో జమిందార్లు,జాగీర్దారుల అరాచకాలను సహించలేక... మొగలాయిల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొని సామాన్య ప్రజల హక్కులను కాపాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే మేరుగు రాజు అన్నారు. గురువారం బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ని పురస్కరించుకొని వర్ధన్నపేట మండలం ఇల్లంద గౌడ సంఘం అధ్యక్షులు సమ్మట సూరి గౌడ్ , ఉపాధ్యక్షులు, కల్లు గీతా కార్మిక సంఘం వరంగల్ జిల్లా గౌరవ సలహాదారులు సట్ల సూరయ్య గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికిఫ్ర ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే మేరుగు రాజు హాజరై గౌడ సంఘం అధ్యక్షులు సమ్మట సూరి గౌడ్ , ఉపాధ్యక్షులు సట్ల సూరయ్య గౌడ్, పోశాల వెంకన్న గౌడ్, గౌడ సంఘం సభ్యులతో కలిసి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేద, బడుగు బలహీనవర్గాలపై జరిగిన అన్యాయాల పైన విరోచిత పోరాటం చేసిన గొప్ప పోరాట



యోధుడని కొనియాడారు.గెరిల్లా పోరాటంతో గోల్కొండ కోటను జయించిన వీరుడు పాపన్నగౌడ్ అని, బహుజనుల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిన పాపన్నగౌడ్ ఆదర్శప్రాయుడని, ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు మడ్డి రాజయ్య గౌడ్, సట్ల నరసింహులు గౌడ్, సట్ల లక్ష్మీనారాయణ గౌడ్, సమ్మెట యాకయ్య గౌడ్, పెద్దగోని కవి రాజు గౌడ్, సట్ల సుభాష్ గౌడ్, సట్ల సాయిలు గౌడ్, సమ్మట వెంకటేశ్వర్లు గౌడ్, సమ్మెట శ్రీరాములు గౌడ్,బాలగాని రాజు గౌడ్,బత్తిని రాజబాబు గౌడ్,సట్ల అనిల్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ల పట్టివేత



వాస్తవం : చెన్నూర్

నిర్మానుష్య ప్రాంతంలో కొంతమంది పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ ఆదేశానుసరం చెన్నూర్ సీఐ బన్సీలాల్, ఎస్ ఐ శ్యామ్ పటేల్ లు తమ పోలీస్ సిబ్బందితో కలిసి పేకాట స్థావరం పై దాడి చేయగా 4 వ్యక్తులు 1) దాడ జంపయ్య, ని: నాగపూర్ గ్రామం, 2) మేకల రాంచందర్, ని: దుగ్నేపల్లి, 3) గజ్జెల రజనీకాంత్, ని: మల్లారం మరియు 4) దెబ్బ హరీష్, ని: దుగ్నేపల్లి పట్టుబడినారు మిగతా వారు దాదాపు 13 మంది పంట చేనులగుండా పారిపోయినారు వారి సమాచారం సేకరించడం జరిగినది, వీరితోపాటు మరికొంతమంది తమ బైకులను అక్కడే వదిలి పారిపోయినారు. పట్టుబడిన 4 వ్యక్తుల నుండి నగదు రూ. 36,000, ఐదు మొబైల్ ఫోన్స్, 3 బైకులు మరియు (52) పేక ముక్కలు స్వాధీన పర్చుకొని వారిని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి క్రైమ్ నెంబర్ 85/2026, యు /ఎస్ ఈ సి. 9 (ఐ) క్రింద కేసు నమోదు చేయడం జరిగినది. పారిపోయిన మిగతావారిని కూడా పట్టుకొని అరెస్ట్ చేయడం జరుగుతుంది. చెన్నూర్ మండలంలో ఎ వరైనా అసాంఘిక చర్యలకు పాల్పడిన ప్రభుత్వంచే నిషేధం చబడిన జూదం ఆడిన యెడల వెంటనే పోలీస్ వారికి సమా చారం అందించగలరు, సమాచారం అందించిన వారి పేర్లు గొప్యంగా ఉంచబడుతాయని పోలీస్‌లు తెలిపారు.

# ప్రజా పాలనా...ప్రగతి ప్రణాళికపై గ్రామ సభ

## పన్నూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం

## పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్

వాస్తవం : రామగిరి

గురువారం రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీ లో "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు.ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ చిందం మహేష్ అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనాథ్,ఎంపీడీఓ శైలజా రాణి,సైబర్ క్రైమ్ ఎస్ఐ రాంబాబు హాజరయ్యారు.ఈ సమావేశంలో రైతు భరోసా పథకం, సన్న రకం వడ్ల కొనుగోలు బోనస్ (రూ.500),ఇందిరమ్మ ఇండ్లు,మహాలక్ష్మి పథకం (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500కే గ్యాస్ సిలిండర్),చేయూత పెన్షన్స్,గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్), కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డులు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరించారు.అలాగే ప్రభుత్వ పథకాల అమలుపై లబ్ధిదారుల అభిప్రాయాలు,సూచనలు స్వీకరించారు.కొత్త పథకాలైన ఇందిరమ్మ కుటుంబ జీవన భీమా ద్వారా ఆర్థిక సహాయం,ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహారం,



మధ్యాహ్న భోజన పథకాలు అమలులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.దివ్యాంగులైన ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెట్రో ఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాల పంపిణీతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కట్టుబడి,ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి రాజీ లేకుండా ముందుకు సాగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కావేటి మల్లీశ్వరి,కార్యదర్శి హేమలత,వార్డు సభ్యులు మున్ని, స్వప్న,రమ,అరుణ,ప్రదీప్,ప్రశాంత్,కృష్ణ కుమార్,గ్రామ స్థాయి అధికారులు,మహిళా సంఘాల సభ్యులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం



వాస్తవం : దౌల్తాబాద్

ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరంగా మారిందని సర్పంచ్ దుర్గేష్ అన్నారు. గురువారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఆదేశాల మేరకు దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో దౌల్తాబాద్ మండలం దీపాయంపల్లి గ్రామానికి చెందిన నారెడ్డి రుక్మమ్మకు రూ.14,500 సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందుతూ వారికి అండగా నిలుస్తుందన్నారు. సీఎం సహాయనిధి ద్వారా ఎంతో మంది పేదలకు ఉపశమనం కలుగుతోందని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో ఆర్థికంగా ఇబ్బంది పడే కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఒక గొప్ప ఆధారంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీశైలం, చిక్కుడు సత్యనారాయణ, జై రాంరెడ్డి, భూంరెడ్డి, యాదవ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి మార్కెట్లో ...రోడ్డెక్కిన గద్దెలు

## మున్సిపాలిటీ అధికారులకు కొరకరాని కొయ్యగ తయారయ్యారు బాబోయ్

## మున్సిపాలిటీ కాలువ దాటి పోటీపడి గద్దెలు కట్టిన చిత్రాలు ఎన్నో

వాస్తవం : మందమర్రి

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణం మార్కెట్ ఏరియాలో వ్యాపారాలు నిర్వహిస్తున్న కొంతమంది దుకాణా దారులు వారు నిర్వహిస్తున్న దుకాణాల అదేవిధంగా వారి భవనాల మెట్లను మున్సిపాలిటీ కాలువలను దాటి ప్రజలు నడుస్తున్న రోడ్లపై నిర్మాణాలు చేస్తూ ఇటు ప్రజలకు అటు మున్సిపాలిటీ అధికారులకు సవాళ్లు విసురుతూ. . పట్టణ ప్రధాన కేంద్రం లో దారులను ఆక్రమించే దారుణాలకు ఒడిగడుతున్నారు. ఇందులో కొందరు వ్యాపార సముదాయాల నాయకులుగా కూడా చలామణి అవుతున్నవారు కూడా.. ఇష్టం వచ్చినట్లుగా రోడ్ల పైన మెట్ల నిర్మాణాలు చేయవచ్చా అంటు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు, పట్టణ నట్ట నడివీధులలో వందలాది మంది నిత్యం తిరిగాడే ప్రదేశంలో రోడ్లను ఆక్రమించడం అంటే



సభ్య సమాజానికి వీరిస్తున్న సూచనలు ఏమిటి ? రాను బిరాను ఈ దారులన్నీ వ్యాపారుల బంగ్లాల మెట్లతో బంద్ చేయడానికేనా.. అంటున్నారు. పట్టణ మేధావులు, విద్యావేత్తలు ,పలు రాజకీయ పార్టీల నాయకులు ,మహిళలు ,సబ్బండ వర్గాల ప్రజలు ఇప్పటికైనా.. మున్సిపాలిటీ అధికారులు చొరవ తీసుకొని రోడ్ల పైన నిర్మించిన అక్రమ మెట్ల నిర్మాణాలను తొలగించి, పారదర్శకత ప్రదర్శించి ,అక్రమ నిర్మాణాలు చేపట్టిన వ్యక్తులు ఏ పార్టీకి చెందిన వారైనా.. చట్టం ముందు అందరూ సమానమనే అంశాన్ని నిరూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పట్టణవాసులు అభిప్రాయపడుతున్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో 317వ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ని పరస్కరించుకొని, జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని ఆడిటో రియంలో గురువారం జిల్లా వెనుక బడిన తరగతుల అభివృ ధి అధికారి, జిల్లా గౌడ కులస్తుల ప్రతినిధులుపాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు సమర్పి ంచి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమములో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ అధికారిఅధికారి యం సౌజన్య, రాజన్న సిరిసిల్ల జిల్లా గౌడ్ అధ్యక్షులు చిదుగు గోవర్ధన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బుర్ర నారాయణ, క్యాషియ ర్ తిరుపతి, అధికార ప్రతినిధులు లక్ష్మీపతి, మల్లేశం, రామ, ఆర్గనైజేషన్ సెక్రటరి రాజు గౌడ్, మల్లికార్జున్, టౌన్ డిపో-1 ప్రెసిడెంట్ బుర చిన్న అంజయ్య, టౌన్ డిపో- 2 ప్రెసిడెం ట్ పరశురంలు గౌడ్ , టౌన్ డిపో- 3 బండారి శ్రీనివాస్ గౌడ్, టౌన్ డిపో- 4 పాకాల అంజయ్య గౌడ్, టౌన్ డిపో-5 బాలసాని అంజయ్య గౌడ్, మండల ప్రతినిధులు దేవరాజు , కార్తీక్ గౌడ్, మహేష్, శివ కుమార్, శ్రీనివాస్, రవి, పంది ర్ల శ్రీనివాస్, పర్శరాములు, తదితరులు పాల్గొన్నారు.

# తరలింపులో మన ఇసుక వాహనం అమలు

## జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

## అధికారులతో ప్రత్యేక సమావేశం



వాస్తవం : సిరిసిల్ల

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇసుక తరలింపులో పారదర్శకత కోసం మన ఇసుక వాహనం అమలు చేస్తున్నా మని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తె లిపారు.మన ఇసుక వాహనం ఆన్ లైన్ విధానం, అప్లికేషన్ డౌన్లోడ్, ఆన్ లైన్ లో అనుమతులు జారీ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో గురువారం తహసీల్దార్లు, పంచాయ తీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లు, గ్రామ పాలన అధికారుల కు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ నిర్మాణ పనులు, ఇందిరమ్మ ఇండ్లు, భవనాలు, ఇండ్ల నిర్మాణాలకు ఇసుక సెంటర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన మన ఇసుక వాహనం అప్లికేషన్, ఆన్ లైన్, వెబ్ సైట్ లో నిర్మాణదారులు ఇసుక ఎలా బుక్ చేసుకోవాలి? డబ్బు ఎలా చెల్లించాలి? ఇసుక ఏ రీచ్ నుంచి పొందాలి? ఆన్ లైన్లో ఆయా అధికారులు ఇసుక అనుమతులు ఎలా జారీ చేయాలో స్పష్టంగా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్ట ర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా మన ఇసుక వాహనం ఆన్ లైన్ విధానం ద్వా రా ఇసుక సరఫరా చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కమిటీ ఆ మోదించిన ఇసుక రీచ్ ల నుంచే ఇసుక తరలించాలని తెలి పారు. ఇసుక తరలింపులో నేరుగా కూపన్లు ఇచ్చే విధానం నుంచి ఆన్లైన్ ద్వారా పొందే విధానం అమలు చేస్తామని, ఇ సుక కేటాయింపు, తరలింపు పూర్తిగా పారదర్శకంగా ఉం టుందని వివరించారు. ఇసుక కోసం ఆన్ లైన్ లో బుకింగ్ చేసుకునే విషయమై రెవెన్యూ అధికారులు సహాయం అంది స్తారని తెలిపారు.ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్ డిఓ వెంకటే శ్వర్లు, జిల్లా మైనింగ్ అధికారి క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## మే చివరి నాటికి పెద్దపల్లి మంథని రోడ్డు విస్తరణ పనులు పూర్తి

## అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి

గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పలు చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి పై ఇంజనీరింగ్ అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ అభివృద్ధి పనులకు సంబంధించి భూ సేకరణ చేసిన తర్వాత పట్టాదా ర్లు ఎక్కడైనా పనులకు ఆటంకం కలిగిస్తే వెంటనే తహసిల్దార్ దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ తెలిపారు.పీఎం జుగాడ్ క్రింద చేపట్టిన పనులు చాలా ఆలస్యం కావడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ రాబోయే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని ప లు విద్యా సంస్థల్లో చేపట్టిన అభివృద్ధి పనులు,నూతన తరగతి గదులు, ఇతర మౌలిక వసతుల పురోగతి వివరాలను కలెక్టర్ రివ్యూ చేస్తూ వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ప నులు పూర్తయి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రా వాలని కలెక్టర్ సూచించారు.మనకు అందుబాటులో ఉన్న స మయంలో పనులు వేగవంతం చేసేందుకు అవసరమైతే షిఫ్ట్ లు పెంచాలని,రాత్రిపూట కూడా లైట్ వెలుతురులో పనులు కొనసాగేలా చూడాలని అన్నారు.మంథని లో 5 కోట్ల రూపా యలతో స్టేడియం నిర్మాణానికి సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.మే 15, 2026 నాటికి పెద్దపల్లి మంథని మధ్య బీ.టి రోడ్డు పనులు పూర్తి కా వాలని,మే నెలాఖరు నాటికి లైనింగ్,మీడియన్ పనులు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు.రావుల చెరువు,అయ్య గారి చెరువు వద్ద బండ్ నిర్మాణం,సుందరీకరణ పనులు వేగవం తం చేయాలని అన్నారు.జిల్లాలోని పంట పొలాలకు మరొక తడి నీటి విడుదల అవసరం ఉందని,సంబంధిత నీటిపారుద ల శాఖ అధికారులు అవసరమైన చర్యలు చేపట్టే చివరి ఆ యకట్టు వరకు సాగునీరు అందే విధంగా చూడాలని అన్నా రు.ఈ సమావేశంలో ఈ.ఈ.పి.ఆర్.శంకరయ్య, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# డప్పు ఆనంద్‌కు ఘన సన్మానం



వాస్తవం : దౌల్తాబాద్

ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డప్పు వాయి ంచేందుకు ఎంపికై ప్రతిభ కనబర్చిన దౌల్తాబాద్ మండలం దొమ్మాట గ్రామానికి చెందిన దేవిగారి ఆనంద్‌ను దౌల్తాబా ద్ జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అ నిల్ కుమార్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతం నుండి జాతీ య స్థాయిలో ప్రతిభ చాటడం గర్వకారణమని తెలిపారు. ఆయన కృషి, పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శమని కొ నియాడారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరు కోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయులు గోపాల్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,విజయ్ కృష్ణ,అంబిక, రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, మనోహర్, విష్ణు తెలిపారు.

# టి జి ఎన్ జి వో అధ్యక్షులు మారం జగదీష్‌కి ఘన సన్మానం



వాస్తవం : సిరిసిల్ల

టి జి ఎన్ జి వో కేంద్ర సంఘ అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన మారం జగదీశ్వర్ ను రాజన్న సిరి సిల్ల జిల్లా టి జి ఎన్ జి వో యూనియన్ ఆధ్వర్యంలో సిరి సిల్లలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ.....తెలంగా ణ రాష్ట్ర సాధన ఉద్యమంలో టి జి ఎన్ జి వో సంఘం కీలక పాత్ర పోషించిందని, రాష్ట్ర నిర్మాణంలో ఉద్యోగుల భాగస్వామ్యాన్ని గుర్తు చేశారు.ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తు, వారి హక్కులను సాధించడ మే సంఘం ప్రధాన బాధ్యతగా పేర్కొన్నారు.ఏ ప్రభుత్వం వచ్చినా, ఉద్యోగుల సమస్యలపై రాజీపడకుండా పోరాడతా మని తెలిపారు.ఈ కార్యక్రమంలో టి జి ఎన్ జి వో రాజ న్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఎలుసాని ప్రవీణ్ కుమార్, కా ర్యదర్శి గాజుల సుదర్శనం, సహ అధ్యక్షులు మెట్ట శ్రీ కాంత్, కోశాధికారి మహమ్మద్ రియాజ్ పాషా, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో పరిసరాల పరిశుభ్రత



వాస్తవం : చందుర్తి

చందుర్తి పోలీస్ స్టేషన్‌లో పోలీసుల ఆధ్వర్యంలో గురువా రం పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఐ జి వెంకటేశ్వర్లు, ఎస్ఐ జిల్లెల్ల రమేష్ , ఎఎస్ఐ సతీష్, హెడ్ కానిస్టేబుల్ లు రామస్వామి, మల్లే శం, కానిస్టేబుల్ లు ప్రమోద్, రవి, ప్రవీణ్, కిషన్, మహే ష్, సిరి వెన్నెల పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రతను కాపా డేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని, శు భ్రత పాటించడం ద్వారా సమాజానికి మంచి సందేశంగా నిలవాలని సూచించారు.

# ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

వాస్తవం : కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా పిట్లం మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి హనుమాన్ ఆలయంలో భక్తుల సందడి బాన్సువాడ డివిజన్ వ్యాప్తంగా గురువారం హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా హనుమాన్ ఆలయాల్లో ఉదయం నుంచి భక్తుల సందడి నెలకొంది జయంతిని పురస్కరించుకొని ఆలయాలను సర్వాంగ సుందరంగా గుడి మొత్తం పువ్వులతో ముస్తాబు చేశారు. ఆలయాలకు రంగులతో పాటు విద్యుత్ దీపాలు పూలతో అలంకరణలు చేపట్టారు. ప్రతి ఏడు లాగే ఈ సంవత్సరం కూడా ఆలయాల్లో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. పిట్లం మండలంలోని పోతు రెడ్డిపల్లి శ్రీ వీరాంజనేయ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు హనుమంతునికి ఉయ్యాల సేవ చేశారు. ఆలయ పూజారులు తేజ గురు స్వామి, సురేష్ శర్మ స్వామీలు వేద మంత్రోచ్చారణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 25 మంది దాతల సహకారంతో హనుమాన్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా కన్నుల పండుగ నిర్వహించినట్లు తేజ



గురు స్వామి తెలిపారు. ప్రతి ఏడు హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకుంటామని ఉదయం నుంచి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారన్నారు ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పిట్లం ప్రాంతాల నుండి కాక మహారాష్ట్ర కర్ణాటక తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చీడపురుగు తో కాంగ్రెస్‌కు నష్టం

### కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల రవి గౌడ్
### యువత ముందుకు రావాలి అహంకార నేతల్ని తిప్పికొట్టాలి

వాస్తవం : జైపూర్

జైపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేసిన కార్యకర్తలను అణగదొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని పార్టీ సీనియర్ నాయకుడు వేముల రవి గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి యువతను మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలు ఎన్నో కష్టాలు పడ్డారని ముఖ్యంగా ఎలక్షన్ల సమయంలో పార్టీని బలోపేతం చేయడంలో తాను కీలక పాత్ర పోషించి యువకులను పెద్ద ఎత్తున పార్టీలో చేర్పించిన విషయాన్ని గుర్తు చేశారు.అయితే ప్రస్తుతం మండలంలో ఒక వ్యక్తి చీడపురుగు లా వ్యవహరిస్తూ పార్టీకి నష్టం కలిగిస్తున్నాడని ఆరోపించారు.ఆ వ్యక్తి అహంకార ధోరణితో అన్నీ నాకే కావాలి యువకులు నా కిందే ఉండాలి అన్నట్లుగా ప్రవర్తిస్తూ ఇతర నాయకులు కార్యకర్తలపై తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నాడన్నారు.ఈ విధమైన వైఖరి వల్ల పార్టీలో విభేదాలు పెరిగి కార్యకర్తల ఉత్సాహం తగ్గిపోతుందని రవి ఆందోళన వ్యక్తం చేశారు.అక్రమ సంపాదనల కోసం పార్టీని వాడుకుంటూ వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు.ఇలాంటి వ్యక్తుల కింద యువత పనిచేయాల్సిన అవసరం లేదని అభిమానంతో ముందుకు వచ్చి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.పార్టీ ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే ఐకమత్యం అత్యవసరమని పేర్కొన్న రవి,నిజాయితీగా పనిచేసే నాయకులకు అవకాశాలు కల్పించాలని కోరారు.పార్టీకి నష్టం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుని అవసరమైతే పార్టీ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు



# గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం

### కోతులనడుమ గ్రామ సభలో తీర్మానం

వాస్తవం: ఎల్కతుర్తి

మండలంలోని కోతులనడుమ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం గ్రామ సభను నిర్వహించారు. గ్రామ అభివృద్ధి ప్రణాళికలు, పెండింగ్‌లో ఉన్న సమస్యలు మరియు ప్రజల అవసరాలపై ఈ సభలో సుదీర్ఘంగా చర్చించారు.సభలోని ముఖ్యాంశాలు:మౌలిక సదుపాయాలు: గ్రామంలోని అంతర్గత మురుగునీటి కాలువల శుభ్రత, సిసి రోడ్ల నిర్మాణం మరియు వీధి దీపాల నిర్వహణపై చర్చించి, అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు.?ఉపాధి హామీ పథకం: ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన కొత్త పనుల గుర్తింపు మరియు కూలీలకు చెల్లింపుల విషయంలో తలెత్తుతున్న ఇబ్బందులపై సమీక్షించారు. తాగునీటి సరఫరా: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామస్తులకు తాగునీటి ఎద్దడి కలగకుండా మిషన్ భగీరథ నీటి సరఫరాను క్రమబద్ధీకరించాలని తీర్మానించారు.సంక్షేమ పథకాలు: అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అధికారులను కోరారు.అధికారుల ప్రసంగం..ఈ సందర్భంగా గ్రామ ప్రతినిధులు మాట్లాడుతూ.. గ్రా



మాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. గ్రామ సభలో ప్రజలు సూచించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా పారిశుధ్యం విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్ల లింగయ్య, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సృజన, వార్డు సభ్యులు,ఉపాధ్యాయులు బానోతు రాజు,వెంకటేశ్వర్లు, మరియు గ్రామ పెద్దలు,శ్రీపతి రవీందర్ గౌడ్, శ్రీపతి మొగిలి గౌడ్,ఎర్రోళ్ల చైతన్య, శ్రీపతి బుచ్చయ్య గౌడ్, ఎర్రోళ్ల సంజీవయ్య, చిరంజీవి, రాజబాబు,ఎర్రోళ్ల రాజేష్, శ్రవణ్ కుమార్,ఎర్రోళ్ల బాబు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఏ ఎన్ ఎం సరోజ, కారోబార్ సునీల్, పంచాయతీ సిబ్బంది, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిషేధిత గడ్డి మందు అమ్మితే కఠిన చర్యలు



వాస్తవం : దౌల్తాబాద్

నిషేధిత గడ్డి మందు (పారాక్వాట్) అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ హెచ్చరించారు. గురువారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో డీలర్లకు నోటీసులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారాక్వాట్ వినియోగం ఆరోగ్యానికి హానికరమని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఈ మందును నిల్వ ఉంచడం, విక్రయించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.డీలర్లు తమ దుకాణాల్లో ఉన్న పారాక్వాట్ స్టాక్‌ను వెంటనే నిలిపివేసి, సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. రైతులు కూడా ఈ నిషేధిత మందును వినియోగించకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.

# మాట నిలబెట్టుకున్న కౌన్సిలర్ కొలిపాక సంపత్



బాధితుడికి అండగా నిలిచిన నాయకుడు

వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి

పెద్దపల్లి పట్టణంలోని 18వ వార్డు కౌన్సిలర్ కొలిపాక సంపత్ అన్న తన మాటను నిలబెట్టుకుంటూ మానవత్వాన్ని చాటుకున్నారు.వార్డుకు చెందిన వేల్పుల రాజేశం కాలు ఇన్ఫెక్షన్ కారణంగా తీవ్ర అనారోగ్యానికి గురై,వైద్యుల సూచన మేరకు మోకాలి వరకు కాలు తొలగించే శస్త్రచికిత్స చేయించుకున్నారు.ఈ విషయం తెలుసుకున్న కౌన్సిలర్ కొలిపాక సంపత్ అన్న వెంటనే స్పందించి,రాజేశంకు ప్రభుత్వం నుంచి పెన్షన్ అందే వరకు ప్రతి నెల తన సొంత డబ్బులతో పెన్షన్ రూపంలో ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.ఆ హామీ మేరకు గురువారం రూ.2000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాను ఎప్పటికీ అందుబాటులో ఉంటానని తెలిపారు.అర్హులైన వారు దరఖాస్తులు ఇవ్వాలని,వాటిని పరిష్కారం దిశగా తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో కుల పెద్దలు వేల్పుల రాజేశం,భూతగడ్డ తిరుపతి, మౌటం శంకర్,మౌటం ఆశాలు,వేల్పుల కనుకయ్య గంగుల సంతోష్ వేల్పుల సంతోష్ యాదగిరి నర్సయ్యలు పాల్గొన్నారు

రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన
వాస్తవం డిజిటల్ పత్రిక
ఆర్ఎన్ఐ అనుమతులున్న
జనోదయ ప్రింట్ పత్రికలకు
రాజకీయ,
ఆర్థిక,సామాజిక,సాహిత్య
వ్యాసాలతోపాటు
ఇతర వార్తల కవరేజ్
సమాచారాన్ని పంపడానికి
ఆహ్వానం
8074124190
9618616110
జనోదయ
వాస్తవం
రేవంత్‌కు వేమూరి దన్ను
మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు
Manasani Krishna Reddy

# రాజన్న గోశాలలో ఆకస్మిక తనిఖీలు

### కోడెలకు ఆహార నాణ్యతను పరిశీలించిన ఆలయ అధికారి

వాస్తవం : వేములవాడ

వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో తిప్పాపురంలో ఉన్న గోశాలను ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.గోశాలకు వచ్చే డీసీఎం వాహనంలో లోడ్ చేసి తీసుకువచ్చిన బ్యాగులను పరిశీలించారు.అందులోని కొన్ని బ్యాగులను తెరిపించి, అందులో ఉన్న పశుగ్రాసాన్ని స్వయంగా చేతులతో తీసి కోడెలకు పెట్టి అవి తింటున్నాయా లేదా, ఆహార నాణ్యత ఎలా ఉందో ప్రత్యక్షంగా పరిశీలించారు.కోడెలకు అందించే ఆహారంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, వాటి సంరక్షణలో నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు. గోశాలలోని షెడ్లు, ఇతర సౌకర్యాలు, వివిధ ప్రాంతాలను కూడా పరిశీలించారు. అలాగే కోడెల నుంచి వచ్చే పెండను ఉపయోగించి బయో



గ్యాస్ ఉత్పత్తి జరుగుతుందా లేదా అనే విషయాన్ని తెలుసుకున్నారు.వేములవాడ రాజన్నకు అందించే ఆరోగ్యవంతమైన కోడలను కానుకగా ఇవ్వాలని రైతులను ఆలయం ముఖ్య కార్యాచరణ అధికారి రమాదేవి కోరారు.ఈ తనిఖీ సందర్భంగా పరివేక్షకులు విజయ్, జూనియర్ అసిస్టెంట్ గొట్టం రవి, గోశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రాచర్ల బొప్పాపూర్‌లో చలివేంద్రం ప్రారంభం




వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో చెలిమి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చెలిమి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కోల నర్సయ్య, దుంపటి వీరాచారి, జక్కుల యశ్పాల్, ములుగు తోట సంతోష్, బుర్రోజు బాలు, చందనం రాజు, బట్టారి సంపత్ కుమార్ పాల్గొన్నారు.అలాగే ఉప సర్పంచ్ కొండపురం వెంకటరెడ్డి, కార్యదర్శి సంతోష్, దుంపటి కృష్ణమూర్తి, రాము, ల్యగల సతీష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు, బొప్పాపూర్ గ్రామ పాలక వర్గ సభ్యులు హాజరయ్యారు.

# నియమాలను పట్టించుకోని సర్పంచ్ భర్తపై విమర్శలు

### గ్రామ సభలో వివాదాస్పద వ్యవహారం

వాస్తవం : జైపూర్

జైపూర్ మండలం నర్వ గ్రామంలో ప్రభుత్వ కార్యక్రమాల్లో నియమ నిబంధనలు పాటించాల్సిన అవసరం ఉన్నప్పటికీ సర్పంచ్ భర్త వాటిని పట్టించుకోకుండా అధికారులతో సమానంగా కూర్చుని మాట్లాడడం గ్రామంలో తీవ్ర విమర్శలకు దారితీసింది.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన గ్రామ సభలో ఈ ఘటన చోటుచేసుకుంది. కార్యక్రమానికి హాజరైన అధికారులతో పాటు సర్పంచ్‌కు ప్రత్యేక స్థానాన్ని కేటాయించగా సర్పంచ్ భర్త మాత్రం అధికారుల పక్కనే కూర్చోవడం చర్చనీయాంశంగా మారింది.గ్రామంలోని ఇతర నాయకులు ప్రజాప్రతినిధులు క్రమపద్ధతిలో ముందున్న కుర్చీల్లో కూర్చున్నప్పటికీ సర్పంచ్ భర్త మాత్రం అధికారులతో



సమానంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.మేమంతా నాయకులమై ఉండగా ఆయన ఒక్కడే అధికారుల సరసన కూర్చోవడం అనుచితం అని వారు పేర్కొన్నారు.ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని భవిష్యత్తులో అధికారులు ఈ విషయంపై దృష్టి సారించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ముగ్గురు అంతర్ జిల్లా దొంగలు అరెస్ట్



### రిమాండ్ కుతరలింపు

వాస్తవం : సిరిసిల్ల

ముగ్గురు అంతరర్ జిల్లా దొంగలను గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిరిసిల్ల రూరల్ సిఐ నాగేశ్వర్ రావు ప్రకటించారు.సిరిసిల్ల, కరీంనగర్, సిద్దిపేట, జగిత్యాల జిల్లాలో పలు కేసులో నిందితులను పట్టుకొని 2 తులాల బంగారు ఆభరణాలు, 11 తులాల వెండి అభరణాలు స్వాధీనం చేసినట్లు తెలిపారు. చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ అజ్గర్ పాషా(21), సనుగుల గ్రామానికి చెందిన పిట్టల అరవింద్(20), వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ కి చెందిన సామల బాలకిషన్(20) అనె నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ నాగేశ్వరరావు ప్రకటించారు. అంతర్ జిల్లా దొంగలను చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ కు సహకరించిన పోలీస్ సిబ్బందిని అభినందించారు.

# మణికొండలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

వాస్తవం : రాజేంద్రనగర్

మణికొండ క్వార్టర్స్ పైప్ లైన్ రోడ్డు సమీపంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఉదయం కన్నుల పండుగగా జరిగాయి. వి ఆర్ 4 సహాయోగ్ చారిటబుల్ ట్రస్టు వారి ఆధ్వర్యములో భక్తులకు పూజా సామాగ్రిని ఉచితంగా అందించారు. మండువ మధుసూదన్ శర్మ పౌరహిత్యంలో ట్రస్టు ద్వారా నిర్వహించిన సామూహిక శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ట్రస్ట్ వారు వినూత్న రీతిలో బ్రహ్మాండంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దాదాపు 100 జంటల పుణ్య దంపతులు వారి బందు మిత్రులు, సన్నిహితులు వ్రతములో పాల్గొనీ తీర్థ ప్రసాదములు స్వీకరించారు. అనంతరం వీరాంజనేయ స్వామి దేవాల



య కమిటీ తరపున అన్నప్రసాద వితరణ జరిగిందని మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు దిలీప్ కక్కడ్, ధర్మపురి సుమనళిని, హరి హరనాథ్ రెడ్డి, మోహన్ కుమార్ పాణిగ్రహి, ఆలయ పూజారి విశ్వనాథ్ శర్మ కమిటీ సభ్యులు జొన్నాడ లక్ష్మయ్య, ధనేశ్వర్, కేశవచారి, పాండు, జ్ఞానేశ్వర్, సదానందం, మల్లేష్, శ్రీరాములు తది తరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ నియోజకవర్గ సాధనలో ముందుంటా

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్

వాస్తవం : మోత్కూర్

రాబోయే అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనలో మోత్కూర్ నియోజకవర్గ సాధన కోసం ఈ ప్రాంత బిడ్డగా తాను ముందుంటానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు గురువారం మున్సిపల్ కేంద్రంలోని ఎల్.ఎన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మోత్కు నియోజవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో మోత్కూర్ గుండాల అడ్డగూడూరు ఆత్మకూర్ మండలాల చెందిన అన్ని రాజకీయ పక్షాల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ తాను ఈ ప్రాంతంలో పుట్టి ఇక్కడే చదివారని ఈ ప్రాంతం పై మక్కువతో మొక్కు నియోజకవర్గ సాధన కోసం రాజకీయాలకు



అతీతంగా కృషి చేసినందుకు తన వంతు సహకారం అందిస్తానని అన్నారు గతంలో నియోజకవర్గాల లో మోత్కూర్ అడ్డగూడూర్ మండలాలు తుంగతుర్తి లో కలవగా ఆత్మకూరు గుండాల మండలాలు ఆలయ నియోజకవర్గంలో కలిసి ఈ ప్రాంత అభివృద్ధి రాజకీయ ఆస్తిత్వం కొంతమేరకు దెబ్బతింది అన్నారు. ఇకనైనా మోత్కూర్ నియోజకవర్గం సాధించుకునేందుకు మంత్రులు, సీఎం రేవంత్ వద్దకు తన ఆధ్వర్యంలో తీసుకెళ్లి స్వయంగా ఒప్పించి నియోజకవర్గాన్ని సాధిద్దాం అన్నారు. ఈ సందర్భంగా ఆయా రాజకీయ పార్టీల నాయకు లు, ఉద్యమ కారులు,పాత్రికేయులు, పలు సంఘాల నాయకు లు నియోజకవర్గ సాధన పై తమ అభిప్రాయాలను వెలిబు చ్చారు.పార్లమెంట్ లో బిల్లు పాస్ అనంతరం డీ లిమిటేషన్ కమిటీ తో పాటు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం కి వినతి పత్రాలు అందించాలన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

## తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు



**వాస్తవం : అడ్డగూడూరు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక గ్రామ పంచాయతీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికేనని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు ముఖ్యఅతిథిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు హాజరై మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు తప్ప గ్రామాల్లో వేరే ప్రభుత్వం ఇచ్చిన ఇల్లే లేదని, తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందుండేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు.అనంతరం మండలంలోని పలు గ్రామాల నిరుపేద కుటుంబ బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మారం గ్రామ సర్పంచ్ మేరీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, తహాశీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, ఏడిఏ బాలు నాయక్, ఏ.ఈ భూక్య ఉమా, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మాజీ పిఏసిఎస్ బ్యాంక్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, పలు గ్రామాల సర్పంచులు, పలు శాఖల సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి



## మాజీ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్

**వాస్తవం : జూబ్లీహిల్స్**

సోమాజిగూడ ( జూబ్లీహిల్స్ నియోజకవర్గం )శ్రీరామ కాలనీ డివిజన్లలో హనుమాన్ జయంతి సందర్భంగా వివిధ హనుమాన్ దేవాలయాలను సందర్శించి, అన్నదాన కార్యక్రమంలో కమిటీల నిర్వాహకుల పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు సోమాజిగూడ మాజీ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్. సంగీత శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతు హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేయడం అనేది మంచి విషయం అని, అదే విధంగా ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఎప్పుడూ ప్రజల పైన ఉండి ఆరోగ్యంగా ఉండాలని ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్న అని పిలిస్తే నేనున్నా అని పలికే వనం శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు పూజల లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు.

# ప్రజా సమస్యలు పట్టించుకోరా..?

## నిలదీసిన గ్రామస్తులు



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో గ్రామ ప్రజలు అధికారులను ప్రశ్నిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ గ్రామసభలో అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ యువకులు మరియు ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.గ్రామ యువకులు మాట్లాడుతూ, కరెంట్ వినియోగదారులను బోర్డులో విలీనం చేసే అంశంపై తీర్మానం చేయాలని సూచించారు. దీనికి స్పందించిన గ్రామస్తులు, “మేము వినియోగదారులం, కరెంట్ బిల్లులు చెల్లిస్తున్నాం. మా డబ్బుల్లో అవినీతి జరుగుతుందని పత్రికల్లో వస్తున్నప్పుడు, దానిపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇలాంటి పరిస్థితుల్లో మేమెందుకు తీర్మానం చేయాలి?” అని ప్రశ్నించారు.గ్రామస్తులంతా ఒక్కసారిగా అభ్యంతరం వ్యక్తం చేయడంతో, ఆ అంశంపై గ్రామసభలో తీర్మానం చేయలేకపోయారు.ఇదే సమయంలో, ఎల్లారెడ్డిపేటలో అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. ముఖ్యంగా మార్కెట్ యార్డ్ నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందని, డ్రైనేజీ పనులు పూర్తికాలేదని, కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు.ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం అవినీతి పాల్పడితే, ప్రస్తుత ప్రభుత్వం ఏం చేస్తోందని గ్రామస్తులు ప్రశ్నించారు. ఎల్లారెడ్డిపేట అభివృద్ధిలో ముందుండాలని గ్రామ ప్రజలు కోరుకున్నారు.

# సాంస్కృతిక కళలను కాపాడుకుందాం



## ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ కళా తపస్వి తపసి యెల్ల పోశెట్టి

**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో హనుమాన్ దేవాలయం సమీపంలో బుధవారం రాత్రి చందుర్తి సాధు సజ్జన భజనమండలి కళాకారులతో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి చరిత్ర నాటక ప్రదర్శన స్వర్గీయ తిప్పని వెంకట్రాజయ్య జ్ఞాపకార్థం వారి వారసులైన తిప్పని శ్రీనివాస్, తిప్పని రవి, తిప్పని నరేష్, తిప్పని సురేష్ ,తిప్పని శ్రీధర్ ల ప్రోత్సాహంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కళాకారుల కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి హాజరై మాట్లాడుతూ... సాంస్కృతిక కళలను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కళాకారులకు ప్రోత్సాహం కల్పిస్తు ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట గ్రామపంచాయతీ సర్పంచ్ పోతరాజు భారతి- నగేష్, ఉప సర్పంచ్ వేణు, చందుర్తి సర్పంచ్ పులి సత్యం గౌడ్ , మాజీ సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, కత్తి తిరుపతి, మాజీ సర్పంచ్ లు దుమ్మ ఆనందం, మాజీ సర్పంచ్ బీమరాజు కళ్యాణి- కనుకరాజు, మాజీ ఎంపీటీసీ వేల్పుల వనజ- దేవస్వామి, తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హనుమాన్ మాల స్వాములకు పండ్లు,మజ్జిగ పంపిణీ



**వాస్తవం : గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలో మతసౌహార్దానికి నిదర్శనంగా నిలిచే విశిష్ట ఘటన చోటుచేసుకుంది. హనుమాన్ మాల ధరించిన స్వాములకు స్థానిక ముస్లిం సోదరులు భక్తి భావంతో పండ్లు, మజ్జిగ పంపిణీ చేసి సోదరభావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని ముస్లిం యువకులు కలిసి హనుమాన్ స్వాములకు సేవలు అందించారు.పవాస దీక్షలో ఉన్న స్వాములకు అరటిపండ్లు, కమలాలు వంటి పండ్లతో పాటు చల్లని మజ్జిగ అందించారు. ఈ కార్యక్రమం ఎంతో స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది.కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ, “మతం వేరు అయినా మనసు ఒక్కటే” అనే భావనను ఇలాంటి సేవా కార్యక్రమాలు బలపరుస్తాయని అన్నారు. గంభీరావుపేటలో ఎన్నో సంవత్సరాలుగా హిందూ-ముస్లిం సోదరభావం కొనసాగుతుండటం గర్వకారణమని తెలిపారు. హనుమాన్ స్వాములు మాట్లాడుతూ ముస్లిం సోదరుల సేవా భావాన్ని ప్రశంసించారు. తమకు ఇచ్చిన ఆతిథ్యం మరచిపోలేనిదని, ఈ సంఘటన మానవత్వానికి మంచి ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు యువకులు పాల్గొని మతసౌహార్దాన్ని ప్రతిబింబించారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ కలయికలో భాగంగా మానవత్వం, పరస్పర గౌరవం, స్నేహభావానికి చిహ్నంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, మహమ్మద్ ఆమెర్, అర్మాన్,అహ్మద్,అజీమ్,అదీబ్,జావెద్,సుఫియాన్, ముదసిర్ పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలలో గ్రామసభ



వాస్తవం : మాడుగులపల్లి

నాగార్జునసాగర్ నియోజకవర్గం మాడుగుల పల్లి మండల పరిధిలోని గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా స్థానిక సర్పంచ్ ల ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించడం జరిగింది ముందుగాతెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు తదుపరి ముఖ్యమంత్రి యొక్క సందేశాన్ని గ్రామసభలో ప్రజలకు వినిపించడం జరిగింది ఈ యొక్క గ్రామ సభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి ఆరు సంక్షేమ పథకాల గురించి లబ్ధి పొందిన ప్రతి వారి నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో కేశవపురం స్పెషలాఫీసర్ దామోదర్ సర్పంచ్ బూర సరిత రమేష్ ఉప సర్పంచ్ గనిపల్లి సాయిలు, గోపాలపురం స్పెషల్ ఆఫీసర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి స్థానిక సర్పంచ్ వీరబోయిన నాగరాజు ఉప సర్పంచ్ కడారి కొండల్ కన్నేకల్ స్పెషల్ ఆఫీసర్ ఏఈఓ సంతోష స్థానిక సర్పంచ్ సర్నాల నాగరాజు,ఉప సర్పంచ్ గోగుల మౌనిక గారకుంటపాలెం స్పెషల్ ఆఫీసర్ శ్యామ్ స్థానిక సర్పంచ్ పెద్ద కృపాకర్ ఉపసర్పంచ్ జొన్నలగడ్డ లక్ష్మారెడ్డి మరియు పాలకవర్గం గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆలయంలో భక్తులు ఉదయం నుంచే భారీగా తరలివచ్చి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.హనుమాన్ విగ్రహానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు. సద్దిమద్దులవాడలోని హనుమాన్ దేవాలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు భక్తి భావంతో పాల్గొన్నారు.వేడుకల అనంతరం భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వరకట్నం హత్య కేసులో భర్తతో పాటు మరో ఇద్దరికి జీవిత ఖైదు

## నేరాలకు పాల్పడిన వారికి జైలు శిక్షలు తప్పదు,శిక్షలతోనే సమాజంలో మార్పు



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి పోలీస్ స్టేషన్ లో నమోదైన వరకట్నం వేధింపు హత్య కేసులో భర్తతో పాటు మరో ఇద్దరికి జీవిత ఖైదు విధించినట్లు గురువారం సిరిసిల్ల జిల్లా ప్రధాన నాయమూర్తి నీరజ తీర్పు వెల్లడించినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు.వివరాల మేరకు రుద్రంగి గ్రామానికి చెందిన ఏనుగందుల రాజయ్యకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన కుమార్తె హేమలత (పద్మ)ను అదే గ్రామానికి చెందిన సింగారపు జనార్ధన్‌కు కట్నాలు, కానుకలు ఇచ్చి వివాహం చేశారు. అయితే, వివాహం జరిగిన కొద్ది రోజుల తరువాత అదనపు కట్నం తీసుకురావాలని భర్త సింగారపు జనార్ధన్, ఆడపడుచు సింగారపు శారద, మేనల్లుడు తెడ్డు సాగర్, అలాగే జనార్ధన్ అన్న కుమార్తె సింగారపు దివ్య కలిసి హేమలతను వేధించడం ప్రారంభించారు.ఈ విషయంపై గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించగా, ఇకపై హేమలతను బాగా చూసుకుంటానని జనార్ధన్ హామీ ఇచ్చి, ఆమెను తిరిగి తనతో కాపురానికి తీసుకెళ్లాడు.తేదీ 3-4-2018 రోజున మళ్ళీ అదనపు వరకట్నం తీసుకొని రావాలని వేధించినడు,అట్టి విషయంలో గొడవ జరుగగా పై నాలుగురు కలిసి హేమలతను కొట్టి చంపాలనే ఉద్దేశంతో రోకలి బండతో తల పైన కొట్టి చంపినారు. ఈ కేసు లొ మృతురాలు యొక్క తమ్ముడు అయినా ఏనుగుందుల సతీష్ పిర్యాదు మేరకు అప్పటి రుద్రంగి ఎస్.ఐ విద్యాసాగర్ కేసు నమోదు చేసినారు, ఇట్టి కేసు లొ అప్పటి డిఎస్పీ వెంకటరమణ కోర్ట్ లొ ఛార్జిషిట్ దాకాలు చేయగా, ఇట్టి కేసులో ప్రాసిక్యూషన్ తరుపున పెంట శ్రీనివాస్ వాదించగా చందుర్తి సి.ఐ వెంకటర్వర్లు, సి ఎం ఎస్ ఎస్ఐ రవీందర్ నాయడు ఆధ్వర్యంలో కోర్ట్ మానిటీరింగ్ కానిస్టేబులు నవీన్, లతీఫ్ , శ్రీనివాస్ లు కోర్ట్ లో 19 మంది సాక్షులను ప్రవేశ పెట్టగా కేసు పూర్వ పరాలు పరిశీలిచిన తరువాత సిరిసిల్ల జిల్లా ప్రధాన నాయమూర్తి నీరజ గ నిందుతులకు ఒక్కొక్కరికి జీవిత ఖైదు తో పాటు ఒక్కొక్కరికి రూ.2000 రూపాయలు జరినామా విధించారు.ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని,శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.పైకేసులలో నిందితులకి శిక్ష పడటంలో కృషి చేసిన పీపీలు పెంట శ్రీనివాస్, చందుర్తి సి.ఐ వెంకటర్వర్లు, రవీందర్ నాయడు,కోర్ట్ మానిటీరింగ్ కానిస్టేబులు నవీన్, లతీఫ్ , శ్రీనివాస్ లు అప్పటి పోలీస్ అధికారులు ఎస్.ఐ మరియు డిఎస్పీ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# నవాబుల కోటలు కొల్లగొట్టిన పేదల పెన్నిధి సర్దార్ సర్వాయి పాపన్న



## ఏగోళం శంకర్ గౌడ్

వాస్తవం : మంథని

మంథని నవాబుల కోటలు కొల్లగొట్టిన పేదల పెన్నిధి,స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని మంథని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎగోళం శంకర్ గౌడ్ అన్నారు సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా మంథని లో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించారు ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తగరం శంకర్ లాల్,3వ వార్డు కౌన్సిలర్ మాచీడి రాజు గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్,మాజీ కౌన్సిలర్ కాయితీ సమ్మయ్య,మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మయ్య, నాయకులు వేల్పుల గట్టయ్య, అంబటి నర్సింగ్,పిల్లి సత్తయ్య,పర్ష బక్కన్న,కొత్త బాలయ్య,పూధరి సాగర్,ఆసిఫ్ ఖాన్, ఇర్ఫాన్,జావిద్,గౌడ సంఘం సభ్యులు పూదరి సమ్మయ్య,మాచీడి సత్యనారాయణ,తాటి సమ్మయ్య బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏప్రిల్ 6 గద్దర్ ఫౌండేషన్ సభను విజయవంతం చేయాలి



## హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి సభ
## గద్దర్ స్ఫూర్తిని కొనసాగించాలన్న పిలుపు
## మెదక్ జిల్లాకు గద్దర్ పేరు పెట్టాలని డిమాండ్
## ప్రజా సంఘాల నాయకుల సంయుక్త విజ్ఞప్తి

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

ఏప్రిల్ 6న హైదరాబాద్‌లో నిర్వహించనున్న గద్దర్ ఫౌండేషన్ రాష్ట్ర స్థాయి సభను విజయవంతం చేయాలని ప్రజా సంఘాల నాయకులు పి. శంకర్, మైస రాములు, తుమ్మ శ్రీనివాస్, మమ్మద్ సుల్తానా, దాసరి ఏగొండ స్వామి, చిప్పల యాదగిరి, బ్యాగరి వేణు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం గజ్వేల్ అంబేద్కర్ సర్కిల్‌లో పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతులు సాధించిన విజయాలు అనే అంశంపై హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం 5 గంటలకు రాష్ట్ర స్థాయి సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజా ఉద్యమాలకు గద్దర్ అందించిన స్ఫూర్తిని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. మెదక్ జిల్లాకు గద్దర్ పేరు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. గద్దర్‌పై జరిగిన కాల్పుల ఘటనను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఈ సభను నిర్వహిస్తున్నామని, ఈ దినాన్ని గద్దర్ పునర్జన్మ దినంగా కూడా పాటిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, సతీష్, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# సిలువపై ప్రేమ గెలిచిన రోజు

**నేడు గుడ్ ఫ్రైడే**

**ప్రేమ శాంతికి నిదర్శనం క్రీస్తు బోధనలు**

**వాస్తవం : మంథని**

మానవాళి చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన, త్యాగపూరితమైన ఘట్టం గుడ్ ఫ్రైడే. ఇది కేవలం ఒక మరణం గురించిన కథ మాత్రమే కాదు, నిస్వార్థమైన ప్రేమ కు, క్షమాగుణానికి నిదర్శనం. రెండు వేల ఏళ్ల క్రితం, యెరూ షలేము వీధులు గందరగోళంతో నిండిపోయాయి. ఏ పాపమూ ఎరుగని యేసుక్రీస్తుపై నేరాలు మోపి, ఆయనకు సిలువ మరణాన్ని ఖరారు చేశారు.సిలువ మార్గం యేసు తన భుజాలపై బరువైన సిలువను మోస్తూ గొల్గొత్తా కొండ వైపు నడిచారు.ఆయన తలపై ముళ్ల కిరీటం పెట్టారు. సైనికులు ఆయ నను కొరడాతో కొడుతూ, అవమానిస్తూ ఉన్నా ఆయన నోరు విప్పలేదు.దారి పొడవునా ప్రజలు ఆయనను చూస్తూ కన్నీరు పెట్టారు. కలువరి కొండపై క్షమాపణ మధ్యాహ్నం 12 గంటల సమయం లో,ఆయనను సిలువపై ఉంచి చేతులకు,కాళ్లకు మేకులు కొట్టారు. ఆ భయంకరమైన నొప్పిలో కూడా యేసుక్రీస్తు తనను హింసిస్తున్న వారిని చూసి ద్వేషించలేదు. దేవుని ప్రార్థిస్తూ ఇలా అన్నారు: "తండ్రీ, వీరు ఏమి చేయుచున్నారో వీరికి తెలియదు; వీరిని క్షమించుము." అపారమైన బాధలో ఉన్నప్పటికీ,తన పక్కనే సిలువ వేయబడిన ఒక దొంగ పశ్చాత్తాపం చెందగా, అతనికి పరలోక రాజ్యంలో చోటు ఉంటుందని వాగ్దానం చేశారు. ప్రకృతి స్పందన మధ్యాహ్నం మూడు గంటల సమయంలో, అప్పటివరకు వెలుగుగా ఉన్న సూర్యుడు మరుగైపోయాడు. దేశమంతటా చీకటి కమ్మింది. యేసు బిగ్గరగా కేక వేసి, "సమస్తమును సంపూర్ణమైనది" అని పలికి తన ప్రాణాన్ని వదిలారు.ఆ క్షణమే దేవాలయంలోని తెర పైనుండి క్రిందికి రెండుగా చినిగిపోయింది, భూమి వణికింది.

**దీనిని 'గుడ్' ఫ్రైడే అని ఎందుకు అంటారు?**

శిక్ష అనుభవించడం బాధాకరమైన విషయమే అయినా, దీనిని 'గుడ్' (శుభ) ఫ్రైడే అని పిలవడానికి కొన్ని ముఖ్య కారణాలు ఉన్నాయి: ప్రేమ: దేవుడు లోకాన్ని ప్రేమించి, మనుషుల పాపాల కోసం తన కుమారుడిని బలిగా ఇచ్చాడని క్రైస్తవుల నమ్మకం. విజయం:ఇది మరణంపై విజయానికి నాంది.పాపం,మరణం యొక్క సంకెళ్లను తెంచడానికి జరిగిన త్యాగం ఇది.నిరీక్షణ:శు క్రవారం మరణం సంభవించినా, ఆదివారం ఆయన తిరిగి లేస్తారనే (ఈస్టర్) గొప్ప నిరీక్షణకు ఇది పునాది.

**ముగింపు**

గుడ్ ఫ్రైడే మనకు నేర్పే పాఠం ఒక్కటే: త్యాగం,క్షమాపణ.ఒకరిని ప్రేమించడం అంటే వారి కోసం మన స్వార్థాన్ని వదులుకోవడం అని యేసుక్రీస్తు తన సిలువ మరణం ద్వారా నిరూపించారు.మౌనంగా ప్రార్థన చేసుకుంటూ,ఆ గొప్ప త్యాగాన్ని స్మరించుకోవడమే ఈ రోజుకు మనం ఇచ్చే నిజమైన గౌరవం.మంథని నియోజకవర్గం లోని 177 చర్చిలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు జరగనున్నా యి.క్రైస్తవులు ఎంతో భక్తిశ్రద్ధలతో చర్చిలలో ప్రార్థనలు నిర్వహించ నున్నారు.ఈ సందర్భంగా యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను ధ్యానం చేస్తూ ఉపవాస ప్రార్థనలు నిర్వహించను న్నారు.ప్రేమ శాంతికి నిర్వచనం




క్రీస్తు బోధనలు అంకరి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్,క్రీస్తు బోధనలు ప్రేమ శాంతికి నిర్వచనాలు.ప్రపంచ శాంతి కోసం ఆయన చేసిన త్యాగం మరువలేనిది. అవమా నించిన,కొరడాతో కొడుతున్నా సత్యం వైపు ఆయన నిలబడ్డారు. ప్రపంచ శాంతి కోసం ఆయన తలపై ముళ్ళ కిరీటాన్ని ధరించా రు.పాపులను రక్షించడానికి ఆయన చేసినటువంటి తన నెత్తురును చిందించారు.క్రీస్తు చూపిన దారిలో ప్రశాంతమైన వాతావరణంలో ప్రతి ఒక్కరు ప్రేమతో నడవాలి.గుడ్ ఫ్రైడే వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరుగును న్నాయి.క్రైస్తవుల అభివృద్ధికి తెలం గాణ ఐటి,పరిశ్రమ ల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిధులు కేటాయించ డం ఆనందకరమైన విషయం. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల అభివృ ద్ధికి కృషి చేయడం హర్షనీయం.

## సమస్యల పరిష్కారానికే

# ప్రజా పాలన గ్రామసభలు



**అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తాం**

**ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**వాస్తవం : గంగాధర ఏప్రిల్ 02:**

గంగాధర మండలం మధురానగర్ లో నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో మ్మెల్యే మేడి పల్లి సత్యం పాల్గొన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలు, ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను తెలుసుకోవడానికి ప్రభుత్వం గ్రామాల్లో ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక గ్రామ సభలను నిర్వహిస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండ లం మధురానగర్ గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఎమ్మెల్యే సత్యం ము ఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు, ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తున్నట్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఉచితంగా సన్న బియ్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం వర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరై నట్లు, మరో 3500 ఇండ్లు రానున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజక వర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గత బిఆర్ఎస్ పాల నలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని, ముక్కిపోయిన దొడ్డు బియ్యం ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సమస్య లను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్క రిస్తామని భరోసా ఇచ్చారు. రానున్న రోజుల్లో చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని తెలి పారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వేముల భాస్కర్, ఎంపీడీవో రాము,ఉప సర్పంచ్ తూం రాజు తదితరులు పాల్గొన్నారు.

## 14వ డివిజన్‌లో

# ప్రమాదకర రోడ్డు

**-బొందలు కంకర కుప్పలతో రోడ్డు**

**-తీవ్ర గాయాల పాలైన బీహార్‌కు చెందిన హమాలీ కార్మికుడు రాకేష్**

**-కాంట్రాక్టర్ ,అధికారుల నిర్లక్ష్యమే కారణం**



**వరంగల్ జిల్లా ప్రతినిధి: (వాస్తవం) ఏప్రిల్ 02**

గ్రేటర్ వరంగల్ నగరంలోని 14వ డివిజన్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ 1వ గేట్ పోలీస్ స్టేషన్ ముందు గొర్రె కుంట క్రాస్ రోడ్డు పూర్తిగా బొందలతో కంకర కుప్పలతో శిధిలమైంది. రాత్రి అయితే ఈ రోడ్డులో కనీసం వీధిలైట్లు లేక వాహనదారులు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బుధవారం రాత్రి సమయంలో బీహార్‌కు చెందిన రాకేష్ అనే వ్యక్తి కోల్డ్ స్టోరేజ్‌లో పనులు ముగించు కుని ఇంటికి వెళ్లే క్రమంలో ప్రమాదవశాత్తు కింద పడిపోయి తీవ్ర గాయాల పాలయ్యాడు. వెంటనే అతనిని తన కుటుంబ సభ్యులు ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించారు. ఇలా ఈ రోడ్డుపై ఎంతోమందికి ప్రమాదవశాత్తు గాయాలయ్యాయని, ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, అధికారులు రోడ్డు పరిస్థితి పరిశీలించి తక్షణమే తగు మరమ్మతులు చేయించాలని వాహనదారులు స్థానిక ప్రజలు కోరుతున్నారు.